నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్: 9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 23-7-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 272 పేజీలు:6 వెల: రూ.1/-

ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటాం.. హుస్సేన్ సాగర్‌ను పరిశీలించిన మంత్రి తలసాని

హైదరాబాద్, జులై 22: హైదరాబాద్ నగర నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్‌కు వరద పోటెత్తింది. ఈ నేపథ్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ కలిసి హుస్సేన్ సాగర్‌ను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి తలసాని మీడియాతో మాట్లాడారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని స్థాయిలలోని అధికారులు క్షేత్రస్థాయిలో పని చేస్తున్నారని చెప్పారు. హుస్సేన్ సాగర్ రిజర్వాయర్‌కు ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఎస్ఎన్‌డీపీ కార్యక్రమంతో అనేక ప్రాంతాల్లో వరద ముంపు సమస్య తొలగిపోయిందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.

జంటనగరాల్లో భారీ వర్షాలతో బంజారా, పికెట్, కూకట్‌పల్లి నాళాలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో హుస్సేన్ సాగర్‌కు 40 వేల క్యూసెక్కుల వరద వచ్చిచేరుతున్నది. సాగర్ నిండు కుండలా మారింది. హుస్సేన్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 513.41 మీటర్లు, ప్రస్తుతం 513.62 మీటర్ల వద్ద ఉన్నది. దీంతో అధికారులు తూముల ద్వారా 5800 క్యూసెక్కుల నీటిని మూసీలోకి విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో లోయర్ ట్యాంక్‌బండ్‌తోపాటు మూసీ పరివాహక ప్రాంత ప్రజలను జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు.

వరదలపై జిల్లా ఉన్నతాధికారులతో మంత్రి పువ్వాడ సమీక్ష

ఖమ్మం, జులై 22: (నేటినిజం ప్రతినిధి): ఎగువన ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, వివిధ ప్రాజెక్ట్ ల నుండి విడుదల అవుతున్న నీరు భారీగా వచ్చి చేరుతున్న దరిమిలా గోదావరి ఉధృతి ఎప్పుడైనా పెరిగే అవకాశం ఉందని అధికార యంత్రాంగం విశ్రమించరాదని వరదలను నిత్యం స్వీయ పర్యవేక్షిస్తున్న రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జిల్లా యంత్రాంగానికి సూచించారు. శనివారం సారపాక ఐటీసి గెస్ట్ హౌస్ నందు జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, వరదల ప్రత్యేక అధికారులు అనుదీప్, కృష్ణ ఆదిత్య, గౌతమ్ పోట్రు, జిల్లా ఎస్పీ వినీత్ ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ చిన మూడు రోజుల నుండి గోదావరి పరివాహక ప్రాంతాల్లో కొనసాగుతున్న పరిస్థితులు, చేపట్టిన కార్యక్రమాలు, చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వరదలపై ఎప్పటికప్పుడు తనకు స్వయంగా ఫోన్ ద్వారా ఇక్కడ పరిస్థితులకు తెలుసుకుంటున్నారని, వరదల వల్ల ప్రజలకు ప్రాణ నష్టం గాని అస్తి నష్టం జరగడానికి వీల్లేదని ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించిం దన్నారు. భద్రాచలం వద్ద వరద క్రమేపీ తగ్గటం, పెరగటం జరుగుతుందని, పూర్తి స్థాయిలో వరదలు అధీనంలోకి వచ్చే వరకు అధికార యంత్రాంగం విశ్రమించరాదని సూచించారు. అలాగే వరద వచ్చి తగ్గిన ప్రాంతాల్లో, ప్రజల నివాస ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబల కుండా పారిశుధ్య, వైద్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల కు సూచించారు. వర్షాలు, వరదల వల్ల పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తిలగించి బ్లీచింగ్ చేయాలని, దోమలు వ్యాప్తి నియంత్రణకు మురుగునీటి నిల్వలు లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నీటి నిల్వలున్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్, రసాయనాలు చల్లాలని, వ్యాధులు ప్రబల కుండా వైద్య క్యాంపులు నిర్వహించి, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, తగిన వైద్యాధికారులను, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా జరగాలని, సురక్షిత మంచి నీరు సరఫరా చేయాలని, అందుకు గాను అవసరం అయిన ప్రతి చోట మంచినీటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటికే లోతట్టు ప్రాంతాల నుండి తరలించిన వారిని అప్పుడే ఇళ్లకు పంపకుండా పూర్తిగా వరదలు తగ్గుముఖం పట్టే వరకు వారికి నచ్చచెప్పి పునరావాస కేంద్రాల్లో ఉండేలా చూడాలన్నారు. వారికి మంచి భోజనం, త్రాగునీరు, విద్యుత్ తదితర వసతుల ఏర్పాట్లు కొనసాగించాలని అన్నారు. నిత్యం పోలీస్ యంత్రాంగం ఆయా ప్రాంతాల్లో గస్తీ ఎర్పాటు చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని పోలీస్ శాఖను ఆదేశించారు.

జీహెచ్ఎంసీ 24గంటలూ పని చేస్తోంది : మేయర్ విజయలక్ష్మి

హైదరాబాద్, జులై 22: హైదరాబాద్‌లో నాలుగైదు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరో రెండు మూడు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అప్రత్తమైంది. లోతట్టు ప్రాంతాలతో పాటు రోడ్లపై నీరు నిలువకుండా చర్యలు చేపడుతున్నది. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి మాట్లాడారు. కంట్రోల్ రూమ్, జీహెచ్ఎంసీ 24 గంటల పాటు పని చేస్తోందన్నారు.

ఐదురోజులుగా సిబ్బంది అంతా క్షేత్రస్థాయిలోనే ఉన్నారని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. గత ఐదురోజుల్లో 900 ఫిర్యాదులు వచ్చాయని, నారాయణగూడలో కొంత నీటి సమస్య ఉందని చెప్పారు. నాలాల పనులు దాదాపు పూర్తయ్యాయనని, జీహెచ్ఎంసీలో చేపట్టిన 36 పనుల్లో 30 పూర్తయ్యాయన్నారు. కంట్రోల్ రూమ్, జీహెచ్ఎంసీ 24 గంటల పాటు పని చేస్తోందని, హైదరాబాద్‌లో 483 శిథిలావస్థ భవనాలు గుర్తించామన్నారు. శిథిలావస్థలో ఉన్న 19 భవనాలను సీజ్ చేశామని, 92 భవనాల మరమ్మతులకు అవకాశం ఇచ్చామని వివరించారు.

వేడుకగా "ఐఎంటి హైదరాబాద్" కాన్వొకేషన్

హైదరాబాద్, జులై 22: ప్రీమియర్ బిజినెస్ స్కూల్, ఐఎంటి హైదరాబాద్ తమ క్యాంపస్‌లో 2021-2023 బ్యాచ్ కోసం స్నాతకోత్సవ (కాన్వొకేషన్) వేడుకను నిర్వహించటం ద్వారా మరో విద్యా సంవత్సరం విజయవంతంగా ముగించింది. ఐఎంటి హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్.కె.శ్రీహర్ష రెడ్డి నేతృత్వంలో ముఖ్య అతిథి డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ చైర్మన్ సతీష్ రెడ్డి సమక్షంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. డైరెక్టర్, ముఖ్య అతిథితో పాటు, కాన్వొకేషన్ లో గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్, అధ్యాపకులు సైతం పాల్గొన్నారు. ముఖ్య అతిథి, డైరెక్టర్ లు జ్యోతి ప్రకాశనం చేయటంతో వేడుక ప్రారంభమైంది. అనంతరం డైరెక్టర్ అధికారికంగా కాన్వొకేషన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించారు. డాక్టర్ కె.శ్రీహర్ష రెడ్డి తమ వార్షిక నివేదికను సమర్పిస్తూ 2023 విద్యా సంవత్సరంలో జరిగిన ముఖ్య సంఘటనలను వెల్లడించారు.

ఐఎంటి హైదరాబాద్ కార్యక్రమాలను గురించి వెల్లడిస్తూ ఆయన గ్లోబల్ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్ 3వ ఎడిషన్ గురించి మాట్లాడారు. డీఈ షా, బార్‌క్లేస్, యాక్సెంచర్‌తో సహా దాదాపు 68 కంపెనీలు నియామకాల కోసం క్యాంపస్‌ను సందర్శించి, గ్రాడ్యుయేట్ చేస్తున్న విద్యార్థులకు అందించిన లాభదాయకమైన అవకాశాలను గురించి డాక్టర్ రెడ్డి మరింతగా వెల్లడించారు. ఐఎంటి హైదరాబాద్ చీఫ్ మెంటర్ కమల్ నాథ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వారి విద్యా ప్రయాణంలో విలువలు, సూత్రాలు, జ్ఞానం, నైపుణ్యాలను నొక్కిచెప్పారు. గ్రాడ్యుయేట్‌లను వారి వృత్తిపరమైన కార్యకలాపాలలో ఆవిష్కరణ, సృజనాత్మకత, వ్యవస్థాపకత శక్తిని ఉపయోగించుకోవాలని ప్రోత్సహించారు.

ముఖ్య అతిథి సతీష్ రెడ్డి స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపిన ఆయన తాను కెమికల్ ఇంజినీరింగ్ చదివి రసాయన శాస్త్రవేత్తగా పనిచేసినప్పటికీ, తన సుదీర్ఘ కెరీర్‌లో వివిధ నిర్వహణ పాత్రలు పోషించానని, ఈరోజు తాను తన కెరీర్ లో తెలుసుకున్న అంశాలను, అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటున్నానని వెల్లడించారు. ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తును పొందాలని ఆయన ఆకాంక్షించారు. 2021-2023 బ్యాచ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఐదు బంగారు పతకాలు, నాలుగు రజత పతకాలు అందించబడ్డాయి. ఐఎంటి హైదరాబాద్‌లోని డీన్ (అకడమిక్స్) డాక్టర్ చక్రపాణి చతుర్వేదుల కృతజ్ఞతలను వెల్లడించటంతో కాన్వకేషన్ వేడుక ముగిసింది.

ప్రమాదపు అంచున హుసేన్ సాగర్

హైదరాబాద్ జూలై 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రాష్ట్రంలోని అనేక ప్రాజెక్టుల్లో పెద్ద ఎత్తున వరద నీరు చేరుతోంది. భారీ వరదతో ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నాయి. ఇన్‌ఫ్లో అధికంగా వస్తుండటంతో ఆయా ప్రాజెక్టుల గేట్లను అధికారులు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు హైదరాబాద్‌లోని జంట జలాశయాలకు వరద పోటు అధికంగా ఉంది. హుస్సేన్‌సాగర్ డేంజెర్ బెల్స్ మోగిస్తోంది. తీవ్రస్థాయిలో హుస్సేన్‌సాగర్‌కు వరద తీవ్రస్థాయిలో పోటెత్తుతోంది. ఎడతెరిపిలేని వర్షాలతో ఎగువ ప్రాంతాల నుంచి హుస్సేన్‌సాగర్‌కు వరద పోటెత్తుతోంది. బంజారా, పికెట్, కూకట్‌పల్లి నాళాల నుంచి హుస్సేన్‌సాగర్‌లోకి 40 వేల క్యూసెక్కుల వరద వచ్చిచేరుతోంది. హుస్సెనసాగర్‌లో నీటి మట్టం ఫుల్‌ట్యాంక్ లెవెల్ దాటింది. హుస్సేన్‌సాగర్ ప్రస్తుత నీటి మట్టం 513.62 మీటర్లుగా ఉంది. అలాగే హుస్సేన్‌సాగర్ ఫుల్‌ట్యాంక్ లెవెల్ 513.41 మీటర్లుగా ఉంది. తూముల ద్వారా హుస్సేన్‌సాగర్ నుంచి 5800 క్యూసెక్కుల నీటిని మూసిలోకి అధికారులు విడుదల చేస్తున్నారు. దీంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. అలాగూ ఉస్మాన్‌సాగర్‌కు కూడా వదర తాకిది అధికంగా ఉంది. ఉస్మాన్‌సాగర్ ఇన్ ఫ్లో 800 క్యూసెక్కులుగా నమోదు అయ్యింది. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా.. ప్రస్తుత నీటి మట్టం 1785.65 అడుగులకు చేరింది.

మరోవైపు తెలంగాణలోని పలు జిల్లాలో ఐఎండీ (ఎఓఆ) రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఈనెల 24న మరో అల్ప పీడనం ఏర్పడనుందని.. రాబోయే ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి మెదక్‌లలో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఐఎండీ ప్రకటించింది.

ములుగు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీ గౌష్ ఆలం ఐ పి ఎస్

ములుగు , జులై 22:(నేటినిజం ప్రతినిధి): ములుగు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ కార్యాలయాన్ని (పునరుద్ధరించబడిన)నూతన హంగులతో నిర్మించగా జిల్లా ఎస్పీ గారు ప్రారంభించారు.

ఫిర్యాదు దారుల సౌకర్యార్థం కనీస వసతులతో కార్యాలయాన్ని నిర్మించడం జరిగిందని కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుదారుల ఫిర్యాదులను క్రమబద్ధకంగా భద్రపరుచుటకు సరిపడ కబోర్డ్స్ , కంప్యూటర్ రూమ్, వెయిటింగ్ హాల్ నిర్మించడం జరిగిందని ములుగు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రవీందర్ గారు తెలియచేసారు.

జిల్లా ఎస్పీ గారు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రవీందర్ గారిని మర్యాదపూర్వకంగా తన యొక్క కుర్చీలో కూర్చుండబెట్టి శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం ఎస్పీ గారు డి ఎస్ పి గారు సిఐ ములుగు పస్రా గార్లు కార్యాలయ పరిసరాల్లో మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం గారు,సి ఐ ములుగు రంజిత్ కుమార్, సి ఐ పస్రా శంకర్ ఎస్ ఐ ములుగు వెంకటేశ్వర్ గార్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

ములుగు జిల్లా కలెక్టర్ గారిని కలిసిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క

ములుగు , జులై 22:(నేటినిజం ప్రతినిధి): ఈ రోజు ములుగు కలెక్టర్ కార్యాలయం లో నూతన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఇలా త్రిపాఠి ఐఎఎస్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మనించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క గారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్,బీసీ సెల్ మండల అధ్యక్షులు పౌడాల ఓం ప్రకాష్ ములుగు ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు గుండ బోయిన రమేష్,సహకార సంఘం డైరెక్టర్ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు బొయిని రాజు,యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వంశీ కృష్ణ,చందు తదితరులు పాల్గొన్నారు

నేటి కందం- నేటికీ అందం

కం॥ గబగబ లాడించుచు.ది
గ్గజములనోడించుచు నధికౌరవులోడన
విజయపుటూడ్పు పుమాయనను
నిజపురమను జేరినాడు నేటిదినమునన్!!

-రాధశ్రీ

(23-7-1555 మొగలు చక్రవర్తి హుమాయును యుద్ధంలో విజయం సాధించి ఢిల్లీ చేరిన రోజు..)

సెల్:9494481210

24న పొంచి ఉన్న మరో అల్ప పీడనం

- తెలుగు రాష్ట్రాలకు భారత వాతావరణ విభాగం హై అలెర్ట్

-పలు జిల్లాలకు ఐఎండీ రెడ్ అలెర్ట్

హైదరాబాద్ జూలై 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : ఇప్పటికే తెలుగు రాష్ట్రాలను వర్షాలు ముంచెత్తుతున్నాయి. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈ క్రమంలోనే భారత వాతావరణ విభాగం (ఎఓఆ) మరో పిడుగులాంటి వార్తను అందించింది. తెలుగు రాష్ట్రాలకు హై అలెర్ట్ ప్రకటించింది. నేడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు జిల్లాలకు ఐఎండీ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. ఈ నెల 24న మరో అల్ప పీడనం పొంచి ఉందని తెలిపింది. రాబోయే ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్‌లలో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది.తెలుగు రాష్ట్రాల్లో నాలుగు రోజుల నుంచి కుండపోత వర్షం కురుస్తోంది. పలు గ్రామాల్లో లో లెవల్ వంతెనలపై వరదనీరు పొంగి పోర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. నదులన్నీ ఉప్పొంగుతున్నాయి. ముఖ్యంగా ప్రాజెక్టుల్లోకి ఎగువ నుంచి పెద్దమొత్తంలో వరద పొటెత్తుతున్న కారణంగా ఆ ప్రాజెక్టుల పరిస్థితి టెన్షన్‌గా మారుతోంది. అయితే గోదావరి నది మాత్రం కాస్త తగ్గుముఖం పట్టింది. ఇంతలోనే మళ్లీ వర్ష సూచన. కాగా.. ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు కారణం క్యుములోనింబస్ మేఘాలు. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉండటంతో పాటు చాలా ఫాస్ట్‌గా కదులుతూ ఉంటాయి. వీటి వల్ల ఇంకో ఇబ్బంది ఏంటంటే.. ఉరుములు, మెరుపులు ఎక్కువగా వస్తూ ఉంటాయి. పిడుగు పాటుకు అవకాశం ఎక్కువ. దీంతో అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు

పెండెన్సీ లేకుండా స్పష్టమైన ఎలక్టోరల్ రోల్‌ను సిద్ధం చేయాలి-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి..

ములుగు , జులై 22:(నేటినిజం ప్రతినిధి): రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పెండెన్సీ లేకుండా స్పష్టమైన ఎలక్టోరల్ రోల్ ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.

శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ములుగు తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసి, మండల పరిధిలో నమోదైన ఓటరు జాబితాను, ఎలక్షన్ సంబంధించిన ఈనీతీఎ 6,7,8 లను (ఓటరు నమోదు, సవరణ, తొలగింపు) తీరు పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్తవహించాలని సూచించారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల జాబితాను నిర్ధారించాలని, గరుడ (బిఎల్ఓ) యాప్ లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలని, పోలింగ్ స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయా చూసుకోవాలని, ఇంకా ఎవైన అవసరమైతే సమకూర్చాలని తెలిపారు. పొలిటికల్ పార్టీ కార్యాలయాలకు 2 కి.మి. దూరంలో, ఓటర్లకు సమీపంగా పోలింగ్ కేంద్రాలు ఉండేలా జాగ్రత్త పహించాలన్నారు. చనిపోయిన ఓటర్ల విషయంలో ఖచ్చితంగా మరణ ధృవీకరణ పత్రాన్ని పొంది, కుటుంబ సభ్యుల ద్వారా వాకబు చేసిన తరువాతే ఓటరు జాబితా నుండి వివరాలను తొలగించాలన్నారు. అనాధాలు, ఒంటరి మరియు కూలీ కొసం ఊరురూ తిరిగే వారి వివరాలను కూడా సేకరించి వారి స్థిర చిరునామా ఆధారంగా ఓటరుగా నమోదు చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా ఉన్న ప్రతిఒక్కరి ఫోటో, వివరాలు సరిగా ఉండాలన్నారు. ఓటరు యొక్క వివరాల్లో మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే సవరణలు చేయడంతో పాటు, కొత్త ప్రదేశంలో నమోదు చేయించడం జరగాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి విజయ భాస్కర్, తాహసిల్దార్ ఎం. సత్యనారాయణ స్వామి, డిప్యూటీ తహశీల్దార్, సీనియర్ అసిస్టెంట్లు, ఆర్ ఐ, తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్‌కు మిగిలింది నాలుగునెలలే

- అధికారం ఎవడబ్బా సొత్తుకాదు

- తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం

- తెలంగాణకాంగ్రెస్ ప్రచార కమిటీ కో-ఛైర్మన్ పొంగులేటి

- అశ్వారావుపేటలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి భారీచేరికలు

- భారీ కార్లర్యాలీతో నియోజకవర్గంలో పొంగులేటికి ఘనస్వాగతం

భద్రాద్రికొత్తగూడెం, జూలై 22 (నేటినిజం ప్రతినిధి) :బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఇంకా నాలుగు నెలలు మాత్రమే మిగలుందని... కేసీఆర్ మాయమాటలకు కాలం చెల్లిందని... రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రాష్ట్రంలో ఎగురనుందని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ప్రచార కమిటీ కో ఛైర్మన్ గా ఎన్నికై తొలిసారిగా అశ్వారావుపేట నియోజకవర్గానికి విచ్చేసిన పొంగులేటికి తొలుత భారీ కార్ర్ యాలీతో ఘనస్వాగతం పలికారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బీఆర్ఎస్ సహా ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అనేక మంది పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అశ్వారావుపేట మండలంలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పొంగులేటి మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఈనెల ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ జనగర్జన సమావేశం రాష్ట్ర రాజకీయ సమీకరణాలను మార్చిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం సభను విజయవంతం కాకుండా చేసేందుకు విఫలయత్నం చేశారన్నారు. ప్రభుత్వం, పోలీసులు ఎన్ని అడ్డంకులు పెట్టినా తమ సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ శ్రేణులకు తెలిపారు. బంగారు తెలంగాణ సాధిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజలను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాలను కానుకగా ఇవ్వాలని ఆయన అన్నారు. ఒకప్పుడు శ్రీనివాసరెడ్డి కొందరికి నాయకుడని కాంగ్రెస్ లో చేరాక ఇప్పుడు అందరివాడయ్యాడని, పాత, కొత్త కార్యకర్తలు అందరూ కలివిడిగా కలిసి పనిచేయాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ ఉవ్విళ్లూరుతున్నారన్నారు. నాయకులు అలుపు లేకుండా పోరాడి రాష్ట్రంలో కాంగ్రెస్ ని అధికారంలోకి తెస్తే, తెలంగాణలో రామరాజ్యం ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. కాంగ్రెస్ లో ఒకటే గ్రూప్ ఉందని అది రాహుల్ గాంధీ గ్రూప్ అని ఆయన అన్నారు. మైనార్టీలకు మేలు జరిగింది కేవలం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అని, కులమతాలకు అతీతంగా కాంగ్రెస్ పాలన సాగుతుందన్నారు. బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్ అని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బయటకు కొట్టుకున్నట్టు నటించినా లోపల ఇద్దరూ ఒకటే అని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, ఉమ్మడి జిల్లాలో ఎక్కడైనా కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి జరిగితే తానే ప్రత్యక్షంగా వచ్చి కార్యకర్తలకు అండగా నిలుస్తానని ఆయన కార్యకర్తలకు అభయం ఇచ్చారు. కొంతమంది పోలీస్ అధికారులు ప్రభుత్వానికి తాబేదార్లుగా పనిచేస్తున్నారని, అధికారం ఎవడబ్బా సొత్తు కాదనీ, నాలుగు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, తమ ప్రభుత్వం వచ్చాక కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన అధికారులను గుర్తుపెట్టుకొని మరీ తరిమికొడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ నాయకులు జారె ఆదినారాయణ, టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ, జూపల్లి రమేష్, ములకలపల్లి మాజీ జడ్పిటిసి బత్తుల అంజి, మొగళ్ళపు చెన్నకేశవరావు, సర్పంచ్ అట్టం రమ్య, ఎంపీటీసీ వేముల భారతి, ఉప సర్పంచ్ రేమళ్ల కేదార్నాథ్, అల్లాడి వెంకట రామారావు, జూపల్లి ప్రమోద్, గోపి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

పుతిన్ దురాక్రమణ దాహానికి 500 రోజులు దాటింది..!

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించిన "ప్రత్యేక మిలటరీ ఆపరేషన్" పేరున ఫిబ్రవరి 24, 2023న ఉక్రెయిన్‌పై అమానుష దాడితో మొదలై నాటో సహాయసహకార ప్రవేశంతో గత 500 రోజులుగా కొనసాగడంతో ప్రపంచ దేశాలన్నీ యుద్ధ ప్రభావంతో ఉత్పత్తి, సరఫరా గొలుసులు తెగిపోవడంతో ఆర్థికంగా 1.6 లక్షల కోట్ల డాలర్లకు పైగా కుంగిపోవడం, మరో లక్ష కోట్ల డాలర్ల వరకు నష్టం వాటిల్లవచ్చనే వార్తలను చూస్తున్నాం. యుద్ధం మూలంగా ఒక వైపు ద్రవ్యోల్బనానికి రెక్కలు వచ్చి ఆకలి కేకలు, మరో వైపు ఇంధన సంక్షోభాలతో సతమతం అవుతున్న దేశాలను చూస్తున్నాం. రావణకాష్ఠంగా రగులుతున్న యుద్ధ మంటలు డ్రోన్లు, క్షిపణులా, రాకెట్ లాంచర్లతో రష్యా బలగాలు ఉక్రెయిన్ గుండెల్లో మారణహోమం సృష్టిస్తున్నాయి. అగ్నికి ఆజ్యం పోసేలా ఇటీవల యూఎస్ పంపించిన క్లస్టర్ బాంబులతో యుద్ధం మరో మలుపు తిరగనుందని హెచ్చరిస్తున్నారు.

అపార ఆస్తిప్రాణ నష్టం:

24 ఫిబ్రవరి 2022న ఏకపక్షంగా రష్యా పుతున్ ప్రారంభించిన ఉక్రెయిన్‌పై నిరవధిక యుద్ధం 500 రోజులు, 16 మాసాలు దాటుతూ విధ్వంసకరంగా, అమానవీయంగా కొనసాగుతూ పరిష్కారమే కనిపించని అనిశ్చిత స్థితిలో కొనసాగుతున్నది. ఇతరుల యుద్ధ నష్ట అంచనాలు ఎలా ఉన్నా ఇప్పటి వరకు 9083లకు పైగా అమాయక పౌరులు, 15,779లకు పైగా గాయపడడం నమోదైందని ఐరాస వివరాలు స్పష్టం చేస్తున్నాయి. వీటికి తోడుగా 6.3 ఉక్రేనియన్ ప్రజలు నిస్సహాయంగా తమ ఆవాసాలకు కన్నీటి వీడ్కోలు పలుకుతూ పొరుగు దేశాలైన యూరోప్‌కు వలసలు వెళ్లి శరనార్థులుగా బతుకులు ఈడ్చుతున్నారు. దీనికి తోడుగా ఇరు దేశాల సైనికులు లక్షల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయి ఉంటారని అంచనా. ఉక్రెయిన్ పక్షాన 17,500 మంది సైన్యం ప్రాణాలు కోల్పోగా, 1.14 లక్షల మంది గాయపడ్డారని యూఎస్ అంచనా వేసింది. రష్యా సైన్యంలో దాదాపు 2.5 లక్షల మంది మరణించడం (దాదాపు 50,000 మంది) లేదా గాయపడడం (2 లక్షల వరకు) జరిగిందని తేల్చారు.

పుతిన్ బాంబులకు ఉక్రెయిన్ అతలాకుతలం:

పొరుగు దేశమైన ఉక్రెయిన్ ప్రభుత్వం రష్యా-వ్యతిరేకంటూ జూలై 2021లోనే పుతిన్ మనసులోని ద్వేషపు మాటలను బయట పెట్టారు. పుతిన్ పుర్రెలో పుట్టిన యుద్ధ పురుగు దినదినం పైచాచికంగా మారుతూ ఉక్రేయిన్ పూర్తి విధ్వంస దిశగా కొనసాగడం ప్రపంచ మానవాళి వ్యతిరేకతను చవిచూస్తున్నది. ఉక్రెయిన్ రాజధాని కీవ్ నగరం వైపులు రష్యా బలగాలు కవాతు చేయడం, ఉక్రెయిన్ అధ్యక్షుడు ఓలోడిమిర్ జెలెన్స్కీ పశ్చిమ దేశాల సహాయంతో ప్రతిఘటించడంతో పుతిన్ దురాక్రమణ ఊహలు నీరుకారిపోవడం, ఇరుపక్షాల మధ్య యుద్ధం కొనసాగడం జరుగుతున్నది. ప్రపంచంలోనే అతి పెద్దదైన యూరొప్‌లోనే అతి ముఖ్యమైనదైన 'జపోరిజ్జియా అణు విద్యుత్ కేంద్రాన్ని' రష్యన్ బలగాలు ఏప్రిల్ 2023లో అదుపులోకి తీసుకోవడంతో న్యూక్లియర్ విస్ఫోటనం జరుగవచ్చనే వార్తలు కూడా చక్కర్లు కొట్టడం విన్నాం. ఐరాస చొరవతో రష్యా ఉక్రెయిన్‌ల మధ్య అంగీకారంతో ఆహార ధాన్యాల ఎగుమతులు ఉక్రెయిన్ నావికా కేంద్రాల నుంచి కొనసాగుతున్నాయి. సెప్టెంబర్ 2023లో పుతిక్ బలగాలు ఉక్రెయిన్‌లోని డోనెట్స్క్, లుహాన్స్క్, జపొరిజ్జయా, కెర్సన్ ప్రాంతాలను ఆక్రమించడం జరిగినా యూఎస్, యూరోపియన్ దేశాలు దురాక్రమణను అంగీకరించడం లేదు. గత అక్టోబర్ మాసంలో కెర్చ్ బ్రిడ్జ్ విధ్వంసం జరిగి, తీవ్రవాదులు చేయవచ్చనే వార్తలను వ్యాప్తి చేయడం చూస్తున్నాం. రష్యన్ బలగాలు ముందు కదలడం సులభం అయ్యింది. ఉక్రెయిన్ శక్తి కేంద్రాలే లక్ష్యంగా రష్యన్ మెసైల్ దాడులతో కొనసాగడం, డిసెంబర్‌లో జెలెన్స్కీ యూయస్ శ్వేతసౌధం దర్శించి అమెరికా అధ్యక్షుడిని కలిసి పలు సూచనలు చేశారు.

యుద్ధాగ్నికి ఆజ్యం పోస్తున్న నాటో దేశాలు:

నాటో కూటమిలో చేరాలనుకున్న ఉక్రెయిన్ ఆలోచనలను వ్యతిరేకించిన పుతిన్ దురాక్రమణతో కొద్ది రోజుల్లో లొంగదీసుకోవాలనుకొని మొదలు పెట్టిన యుద్ధం నేటికీ కొనసాగడంతో ఇరువైపుల తీవ్ర ఆస్తిప్రాణనష్టాలతో పాటు నేడు ఉక్రెయిన్ అత్యంత పతన స్థితికి చేరి అస్థవ్యస్థం అయ్యింది. నాటో కూటమిలో ఉక్రెయిన్ చేరితే రష్యా సరిహద్దుల వరకు పాశ్చాత్య దేశాల బలగాలు చేరి తమ సార్వభౌమత్వం దెబ్బ తింటుందని పుతిన్ యుద్ధభేరా మోగించారని మనకు తెలుసు. యుద్ధంతో రష్యా ప్రత్యక్షంగా విధ్వంసం కాకున్నప్పటికీ ఆదేశ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతున్నది. సైనికుల సంఖ్య తగ్గడంతో సామాన్య పౌరులు, ఖైదీలను కూడా నిర్బంధంగా సైనికులుగా మార్చవలసి వస్తున్నది. అణ్వాయుధాలు ప్రయోగించైనా యుద్ధం గెలవాలనే కోరిక తీరకుండా యుద్ధ తీవ్రత పెరుగుతోంది. పుతిన్, జెలెన్స్కీల మధ్య శాంతి చర్చలకు వేదిక కరువైంది, మధ్యవర్తిత్వం చేసే వారే కనిపించడంతో లేదు కాబట్టి ఇరుపక్షాలు శాంతియుతంగా సమస్యకు పరిష్కారం చూసుకోవాల్సిన అగత్యం ఏర్పడింది. నేడు రష్యాలో 12.75 లక్షలు, జర్మనీలో 10.77 లక్షలు, పోలాండ్‌లో 10 లక్షలు, చెక్ రిపబ్లిక్‌లో 3.5 లక్షలు, యూకెలో 2.07 లక్షల శరణార్థుల తలదాచుకుంటున్నారు.

శిధిలాల్లో ఉక్రెయిన్ ఆవాసాలు:

ఉక్రెయిన్‌లోని ఆవాస భవనాలు, ఆసుపత్రులు, పవర్ ప్లాంట్లు, డ్యామ్‌లు, బ్రిడ్జిలు, మౌళిక వసతులు విసిరిన పుతిన్ బాంబులకు నేలమట్టం అయ్యాయి. నేడు దాదాపు 20 శాతం ఉక్రెయిన్‌ను రష్యా బలగాలు ఆక్రమించాయని, పలు కీలక సంస్థలను చేజిక్కించుకున్నాయని తెలుస్తున్నది. నాటో కూటమి దేశాల చేయూతతో రష్యా దురాక్రమణ దూకుడును ఎదిరించడం తప్ప మరో మార్గం లేని దుస్థితిలో ఉక్రెయిన్ ఉన్నది. యుద్ధం సమస్యలకు ముగింపు కాదని, ఆయుధాలు ప్రపంచ ఆకలిని పెంచుతాయని, బాంబులు మరణమృదంగం మోగిస్తాయని తెలుసుకొని, గుణపాఠం నేర్చుకొని యుద్ధానికి చరమగీతం పాడాలని ప్రతి ప్రపంచ పౌరుడు కోరుకుంటున్నాడు. ప్రపంచ మేలును కోరి రష్యా ఉక్రెయిన్‌లు చర్చల తలుపులు తెరిసి యుద్ధ ముగింపుకు అంగీకరించాలని భారత్ లాంటి తటస్థ దేశాలు కోరుకుంటున్నాయి.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఆగస్ట్ 16 నుంచి పిజి రెండు, నాలుగు సెమిస్టర్ పరీక్షలు

హైదరాబాద్, జులై 22: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో నిర్వహించాల్సిన పీజీ రెండు, నాలుగో సెమిస్టర్ పరీక్షల టైం టేబుల్‌ను రీ షెడ్యూల్ చేశారు. జులై 28 నుంచి నిర్వహించాల్సిన సెమిస్టర్ పరీక్షలను ఆగస్టు 16 నుంచి నిర్వహించాలని ఓయూ అధికారులు నిర్ణయించారు. రెండు, నాలుగు సెమిస్టర్ పరీక్షలకు సంబంధించిన షెడ్యూలును త్వరలోనే విడుదల చేస్తామని తెలిపారు. ఓయూ వీసీ ప్రొఫెసర్ డీ రవీందర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యం లో శనివారం నిర్వహించిన సమావే శంలో పీజీ సెమిస్టర్ ఎగ్జామ్స్‌తో పాటు పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి క్యాంపస్, అనుబం ధ కాలేజీలు, జిల్లా పీజీ సెంటర్ల ప్రిన్సిపాల్స్‌తో పాటు ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు హాజరయ్యారు.పీజీ సెమిస్టర్ ఎగ్జామ్స్ వాయిదా వేయాలని ఇటీవలే ఓయూ విద్యార్థులు తమ నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. సిలబస్ పూర్తి కానీ సందర్భంగా ఎగ్జామ్స్ వాయిదా వేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. మొత్తానికి ఎగ్జామ్స్‌ను ఆగస్టు 16 నుంచి నిర్వహించనున్నారు.

గవర్నర్ పర్యటన .. ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

హైదరాబాద్, జులై 22:రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ వి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర గవర్నర్. గౌరవ ఎన్ అబ్దుల్ నజీర్ పర్యటన పురస్కరించుకొని కృష్ణాజిల్లా పెనమలూరు మండలం గంగూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రం సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు జిల్లా కలెక్టర్. ప్రక్కనే ప్రోక్లైన్తో జరుగుతున్న మట్టి చదును పనులు జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రైతులతో ముఖాముఖి సభా ప్రాంగణం, ఛాయాచిత్ర ప్రదర్శనశాలల ఏర్పాటు పక్కాగా చేయాలన్నారు.

రైతు భరోసా కేంద్రానికి వచ్చే మార్గంలో గుంతలుగా ఉన్న రహదారిని బాగు చేయాలన్నారు. సమయం చాలా తక్కువ ఉన్నందున యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలన్నారు. గవర్నర్ పర్యటన సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్తు ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జనరేటర్ను ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఉయ్యూరు ఆర్డిఓ విజయ్ కుమార్ వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు శ్రీధర్ జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి డి ఎల్ డి ఓ నాంచారావు తహసిల్దారు శివయ్య ఎంపీడీవో సునీత శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటించాలి- కలెక్టర్ డా. సుజనా

అమరావతి, జులై 22: ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటించాలని కర్నూలు జిల్లా కలెక్టర్ డా.సుజనా తెలిపారు. శనివారం ఉదయం టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల యంత్రాంగంతో సమీక్షించారు. కర్నూలు జిల్లాలో ఇంటింటికి ఓటర్ల సర్వే కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించిన కర్నూల్ రెవెన్యూ డివిజన్ లోని వెల్దుర్తి మండల కేంద్రంలో బీఎల్ఓ పై సస్పెన్షన్ వేటు పడింది.

వాలంటరీతో కలిసి బీఎల్ఓ ఇంటింటా సర్వేలో పాల్గొన్నారు. దీంతో కలెక్టర్ డాక్టర్ సుజనా సస్పెన్షన్ కు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాన్ని నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని సూచించారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికి వాలంటరీతో కలిసి సర్వే చేస్తే సస్పెన్షన్స్ ఉంటాయని సూచించారు.

ఏపీలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరిగాయి.. ఎంపీ కనకమేడల ప్రశ్నకు కేంద్రం సమాధానం

న్యూఢిల్లీ, జులై 22: ఆంధ్రప్రదేశ్‌లో 2019 నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఎక్కడా తగ్గలేదని, ఇంకా చెప్పాలంటే క్రమేణా పెరిగాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆల్ టైమ్ రికార్డు స్థాయి పెట్టుబడులు వచ్చాయని వెల్లడించింది. ఈ ఒక్క ఏడాదిలోనే అత్యధికంగా 284.22 మిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చినట్టు కేంద్రం రాజ్యసభలో ఇచ్చిన ఓ సమాధానంలో పేర్కొంది.

ఆంధ్రప్రదేశ్‌లో 2019 తర్వాత విదేశీ పెట్టుబడులు దారుణంగా పడిపోయాయా ఆ కారణంగా రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధి, ఉపాధి కల్పన తగ్గిందా అంటూ తెలుగుదేశం రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర కుమార్ శుక్రవారం సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సోమ్ ప్రకాశ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అందులో గణాంకాలతో సహా పెట్టుబడుల వివరాలను పొందుపరిచారు. ఆ ప్రకారం కోవిడ్-19 పరిస్థితుల కారణంగా 2020-21 ఆర్థిక సంవత్సరంలో మాత్రమే పెట్టుబడులు తగ్గాయి మినహా ప్రతియేటా క్రమంగా పెరుగుతూనే పోయాయి.

ఆయా రాష్ట్రాల్లోని సహజ వనరులు, మార్కెట్ సైజ్, మౌలిక వసతులు, రాజకీయంగా పెట్టుబడులకు అనుకూల వాతావరణం, సూక్ష్మ ఆర్థిక స్థిరత్వం, పెట్టుబడులపై విదేశీ పారిశ్రామికవేత్తల ధోరణి వంటి అంశాలపై విదేశీ పెట్టుబడులు ఆధారపడి ఉంటాయని కేంద్ర మంత్రి ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నారు.

పల్నాడు జిల్లా దాచేపల్లిలో వైద్యం వికటించి మహిళ మృతి..

అమరావతి, జులై 22:దాచేపల్లి ప్రభుత్వ హాస్పిటల్లో ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్న మహిళ నందిని భాయ్ కొన్ని గంటలకే వైద్యం వికటించడంతో మృతి చెందింది . దీంతో ప్రభుత్వ ఆసుపత్రి ముందు బంధువులు నిరసనకు రిగారు.. వైద్యుల నిర్లక్ష్యంతో తమ బిడ్డ మృతి చెందింది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న దాచేపల్లి పోలీసులు ఆందోళన చేస్తున్నవారిని శాంతింపజేశారు.. మృతురాలి స్వస్థలం దాచేపల్లి మండలం శంకరాపురం కాగా, మృతురాలికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.

నిరుద్యోగులను అవమానించిన ఎమ్మెల్సీ కవిత.. మానాల మోహన్ రెడ్డి

నిజామాబాద్, జులై 22:జాబ్ మేళా పేరుతో జిల్లాలోని నిరుద్యోగులను ఎమ్మెల్సీ కవిత అవమానించారని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మండిపడ్డారు. శనివారం నిజామాబాద్ నగరంలోని జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి పిసిసి ఉపాధ్యక్షులు తాహీర్ బిన్ హందాన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ జాబ్ మేళా పేరుతో నిరుద్యోగులను అపహాస్యం చేశారని కవిత మాట్లాడుతూ జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చినందుకు సంతోషపడు తున్నానని అనడం ఆమె తల బిరుసో లేక అజ్ఞానమో అర్థం కావడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజా ప్రతినిధులు ఎక్కడైనా నిరుద్యోగులు ఉండకూడదని కోరుకుంటారు.. కానీ కవిత అందుకు భిన్నంగా జిల్లాలో పెరుగుతున్న నిరుద్యోగ యువతను చూసి సంబర పడిపోతున్నారని ఆయన అన్నారు.అసలు ప్రారంభమే కానీ ఐటి హబ్ పేరుతో జాబ్ మేళా నిర్వహించడమే హాస్యాస్పదమని అన్నారు. దానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కవిత హాజరై మాట్లాడిన తీరు సగటు నిరుద్యోగిని మనోవేదనకు గురిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామ్మూర్తి గోపి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్, రాష్ట్ర ప్రచార కమిటీ ఈసీ మెంబర్స్ జావిద్ అక్రమ్, గడుగు రోహిత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, అష్రాఫ్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకం-అభివృద్ధికి అంకితం

-మంథని కన్నబిడ్డ ,సింగరేణి ముద్దుబిడ్డ భూమారెడ్డి

పెద్దపల్లి జూలై 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా మంథని శాసనసభ నియోకవర్గం అభివృద్ధి పై విద్యావంతులు దృష్టి సారిస్తున్నారు. సొంతగడ్డకు ఇతోధిక సేవ చేయాలనే తపనతో ఎన్నో ఏళ్లుగా ప్రజలతో మమేకమైన ప్రగతిశీల ఆలోచనాపరుడు, సింగరేణి మాజీ అధికారి కొమ్మిడి భూమారెడ్డి ఈ వరసలో ముందున్నారు.

ఉన్నత విద్యార్హతలు, ఏ మాత్రం మచ్చలేని జీవితం, ఎన్నో పేరు ప్రఖ్యాతులు, సేవ చేయాలన్న తపన ఉన్న భూమా రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నేతృత్వంలో జరుగుతున్న తెలంగాణ అభివృద్ధి విప్లవంలో పాలుపంచుకోవాలని ఉవ్విళ్లూరుతున్నారు. డైనమిక్ యువనేత కేటీఆర్, సీనియర్ నాయకుడు కొప్పుల ఈశ్వర్ దీవెనలతో, ఇతర నేతలు, కార్యకర్తల అండ దండలతో మంథని కోసం ప్రాణం ఫణంగా పెట్టి సేవలందించాలని గట్టి సంకల్పంతో ఉన్నారు.

మంథని మండలంలోని ఆరెంద గ్రామానికి చెందిన భూమారెడ్డి విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలంతో విద్యార్థుల సమస్యలపై పోరాటాలు నిర్వహించారు.

ఆంధ్ర ప్రదేశ్ పాలిటెక్నీక్ కాలేజీల సంఘం ప్రెసిడెంట్ గా అయన సేవలు విద్యార్థిలోకం మరువలేనివి. మంచి విద్యార్హతలు సాధించి ఉద్యోగంలో చేరాక సింగరేణి అధికారిగా తన విధులను నిర్వహిస్తునే మానవతావాదంతో, సమాజ హితం, కార్మిక సంక్షేమాన్ని కాంక్షించి 33 సంవత్సరాల పాటు అనేక సేవలందించి ప్రజల మన్ననలు పొందారు.

సింగరేణిలో 1987లో చేరిన తర్వాత అండర్ మేనేజర్, సేఫ్టీ మేనేజర్, ఎస్టేట్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన సేవలకు గాను పలు పురస్కారాలను అందుకున్నారు. సింగరేణిలో చేరిన తర్వాత కూడా కార్మిక పక్షపాతిగా తన సేవాతత్పరతను చాటుకున్నారు. నియోజకవర్గంలో భూమారెడ్డి పర్యటించని గ్రామం గానీ, తెలియని నాయకుడు గానీ లేరనడంలో అతిశయోక్తి లేదు.

మంథని నియోజక వర్గం సమస్యలపై పూర్తి అవగాహనతో ఉన్న భూమారెడ్డి పదవీ విరమణ తర్వాత తన ప్రాంత ప్రజల సమస్యలపై మరింత దృష్టి కేంద్రీకరిం చారు. ప్రజల తలలో నాలుకలా ఉంటూ నికార్సైన నాయకుడిగా పేరున్న ఆయన ప్రత్యక్ష రాజకీయ రంగ ప్రవేశం చేయడం ద్వారా ప్రజా ప్రతినిధిగా సమస్యలను పరిష్కరిం చాలని భూమారెడ్డి ఆత్మీయులు, మద్దతుదారులు కోరుతున్నారు. భూమారెడ్డికి నియోజక వర్గంలో మంచి పేరుంది. మచ్చలేని అధికారిగా సింగరేణి కార్మికుల్లో పదిలమైన గుర్తింపు ఉంది. అనుకుంటే సాధిస్తాడనే నమ్మకం, విశ్వాసం తన తోటి వారిలో ఉంది. "నేను ముందు నుంచీ ప్రజల మనిషిని. ప్రజా సమస్యల పరిష్కారానికి నేను ఎంతకైనా తెగిస్తాను. నా చిత్తశుద్ధి, సేవా తపనలు తెలుసుకాబట్టే ప్రజలు దీవిస్తున్నారు," అని భూమారెడ్డి అంటారు.

ప్రజా సేవ చేయడానికి అన్ని వర్గాల సహకారం కావాలని కోరుకుంటున్న భూమారెడ్డి ఇప్పటికే నియోజక వర్గంలోని ఆత్మీయులతో సమావేశమవుతున్నారు.

ఆయనకు రాజకీయ నాయకులతో ఉన్న సత్సంబంధాలు కూడా కలిసివస్తున్నాయి. భూమారెడ్డిని గెలిపిస్తే నియోజక వర్గం అభివృద్ధికి నిస్వార్థంగా సేవ చేస్తాడనే నమ్మకం ఆయన గురించి తెలిసిన ప్రతి ఒక్కరిలో బలంగా ఉంది.

విద్యావంతులకు పట్టంకట్టడం మంథని నియోజకవర్గం ప్రత్యేకత. ఇక్కడి నుంచి పలు పర్యాయాలు గెలుపొందిన పాముల పర్తి వెంకట నరసింహారావు ప్రధాన మంత్రి స్థాయికి ఎదిగారు. దుద్దిళ్ల శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా కీలకమైన పదవిలో కొనసాగారు. ఆయన కుమారుడు శ్రీధర్ బాబు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. భూమారెడ్డి ప్రజాబలం, పలుకుబడి స్థానిక నేతలకు ఉపకరించాయి.

ఈ నియోజక వర్గం నుండి 1994లో టీడీపీ, 2014లో టీఆర్ ఎస్ అభ్యర్థులు గెలుపొందారు.

"ఇది విద్యావంతుల అడ్డా. ఈ సారి బీఆర్ఎస్ మంథనిలో గెలవాలంటే విద్యావంతుడు, స్నేహశీలి, సచ్ఛీలుడు, నీతి మంతుడు, వివాదరహితమైన భూమారెడ్డి మాత్రమే తగిన వ్యక్తి," అని ఒక సీనియర్ నాయకుడు అభిప్రాయపడ్డారు.

ప్రజా సేవ చేయ డానికి తనకో అవకాశం కల్పించాలని కోరుకుంటున్న భూమారెడ్డిని బీఆర్ఎస్ నాయకత్వం ఆదరించి అక్కునచేర్చుకుని మంథనిని కైవసం చేసుకుంటుందని అయన సన్నిహితులు ధీమాతో ఉన్నారు. అన్ని సామాజిక వర్గాలతో ఉన్న మంచి సంబంధాలు, ప్రజా సమస్యలపై సంపూర్ణ అవగాహన, వాటి పరిష్కార మార్గాలను కనిపెట్టే బుద్ధిబలం, బీఆర్ఎస్ నేతల దీవెనలు ఆయనకు కలిసొచ్చే అంశాలనడంలో సందేహం లేదు.

గీత కార్పోరేషన్‌కు 5 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలి

-కల్లు గీత వృత్తిని అభివృద్ధి చేయాలి

-గీత కార్మికులకు అండగా ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తా

-జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్

సంగా రెడ్డి జూలై 22(ఎక్స్ ప్రెస్ న్యూస్); గీత కార్మికుల యొక్క సమస్యలను దృష్టిలో ఉంచుకొని వారి యొక్క సమస్యలను పరిష్కరించే వరకు తన బాధ్యతగా కర్తవ్యం గా చట్టాన్ని దృష్టిలో ఉంచుకో ఉద్యమ నేపథ్యంలో పోరాట బాటలో అలుపెరగని పోరాటం చేయడానికి వెనుకాడకుండా గీతా కార్మికులను కాపాడుకుంటానని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేసారు.సంగా రెడ్డి జిల్లా కేంద్రంలోని మంజీర హోటల్ లో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా మొదటి మహాసభలు జరిగాయి. ఈ మహాసభలకు జిల్లా నాయకులు పల్నాటి నర్సింలు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమర వేణి నర్సాగౌడ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాల్ రాజ్ గౌడ్ , రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ చంధి శ్రీనివాస్ గౌడ్, జాతీయ కోశాధికారి AV బాలేశం గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ చంది శ్రీనివాస్ ఎఉజూ రాష్ట్ర అధ్యక్షులు రాగుల కిరణ్ కుమార్ గౌడ్,గార్లు పాల్గొని ప్రసంగించారు ఈసమావేశంలో పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆన్ని కులాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తు గీత కార్మికులను, గౌడ కులస్తులపై సవతి తల్లి ప్రేమను చూపుతూ ఎలాం టి సంక్షేమ పథకాలు అమలు చేయ కుండా గతంలో ఇచ్చిన హామీలు మ ర్చిపోయి మళ్ళీ ఎన్నికల కోసం వస్తున్న BRS కెసిఆర్ ప్రభుత్వం వెంటనే ఆన్ని కులాలకు ఇచ్చినట్లు గౌడ కులానికి గీత కార్పోరేషన్ కు 5, వేల కోట్ల రూపాయలు కేటాయించి కల్లు గీత వృత్తిని ఆధునీకరించి అభివృద్ధి చేయాలని కోరారు.మునుగోడు ఎన్నికల ముందు KTR గౌడ అత్మీయ సమ్మేళ ్సంలో పెట్టీ గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇస్తామని , చెప్పి గీత కార్మికులకు సేఫ్టీ మోకులు ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయకపోగా బీసీ కులాలకు లక్ష రూపాయల పతకం పెట్టీ అందులో గౌడ కులస్తలకు లేకుండా చేయడం సరైన పద్ధతి కాదని వెంటనే ఆ పతకం గౌడ కులస్తులు అమలు చేసి గీత కార్పోరేషన్ కు 5, వేల కోట్ల రూపాయలు కేటాయించి కల్లు గీత వృత్తిని అభివృద్ధి చేయాలని ఆన్ని రంగాలలో కుల దామాషా ప్రకా రం రిజర్వేషన్స్‌లు కల్పించాలని డిమా ండ్ చేశారు లేని యెడల రాబోయే ఎన్నికల్లో గౌడకులస్తుల సత్త చటుతా మని హెచ్చరించారు. ఆనంతరం సంగారెడ్డి జిల్లా మోకుదెబ్బ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకా వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్నాటి నర్సలు గౌడ్, పటెల్ పోచాగౌడ్,చిన్న పట్ల శ్రీమాన్ నారాయణ గౌడ్, చిన్న పాపని అర్జున్ గౌడ్, చౌటి అనిల్ కుమార్ గౌడ్, నల్ల మల్లా గౌడ్, చిన్న పాపని రామ గౌడ్,నల్ల శంకర్ గౌడ్, కలాలి చంద్ర గౌడ్, జక్క పల్లి చంద్రశేఖర్ గౌడ్, గొండ్ల మహేష్ గౌడ్, అట గొని ఆంజనేయులు గౌడ్,ఐ, యశ్వంత్ గౌడ్, పుట్టల శ్రావణ్ కుమార్ గౌడ్ లతో పాటు జిల్లా లోని వివిధ మండ లాల గీత కార్మికలు గౌడకులస్తులు పాల్గొన్నారు.ఆనంతరం సంగారెడ్డి జిల్లా మోకుదెబ్బ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అవినీతిపై మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టే.. స్రవంతి రెడ్డి

నిజామాబాద్, జులై 22: అవినీతిపై ఎమ్మెల్సీ కవిత మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని నిజామాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం నిజామాబాద్ నగరంలోని ప్రగతినగర్ లో గల భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్రవంతి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అర్వింద్ ని వెంటాడి ఓడిస్తానన్న కవిత ఇప్పుడు మాటలు మార్చి, అరవింద్ మీద ఎవరు నిలబడ్డా బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటామని వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎంపీ అరవింద్ తాను చేసిన అవినీతి గురించి రుజువు చేయాలని, లేకపోతే పూలాంగ్ చౌరస్తాలో ముక్కు నేలకు రాయలన్న వ్యాఖ్యల మీద ఆమె స్పందిస్తూ? కవిత ఎంపీగా ఉన్నప్పుడు, తండ్రి సీఎంగా ఉన్నప్పటికీ జిల్లాకు కవిత చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.

మాధవ్ నగర్ ఆర్ఓబి పనులకు సంబంధించిన కాంట్రాక్టర్ ఈమె కమిషన్లకు భయపడి పారిపోయిన మాట వాస్తవం కాదా అని ఆరోపించారు. మాధవ్ నగర్ , ఆర్మూర్ మామిడిపల్లి, అడవి మామిడిపల్లి పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. అర్సపల్లి ఆర్ఓబి కి సైతం 137.5 కోట్లు మంజూరు చేయించుకున్న ఘనత అరవింద్ కే దక్కుతుందన్నారు. ఈడి విడుదల చేసిన సప్లమెంటరీ చార్జిషీట్లో కవిత భర్త అనిల్ కుమార్ పేరు ఉందని, మీడియా సంస్థలు కూడా వీటిని ప్రసారం చేశాయని, అవినీతి చేసిన ప్రతి ఒక్కరూ జైలుకే వెళ్తారని ఎంపీ అర్వింద్ అన్నారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఈసమావేశంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పంచరెడ్డి ప్రవళిక , కార్పొరేటర్లు సౌజన్య, మమత, ఇందిరా, మహిళా మోర్చా నాయకురాలు వరలక్ష్మీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్ లోనే నిరుద్యోగం తక్కువ- కేంద్ర సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖూబా

న్యూఢిల్లీ, జులై 22:ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్ లోనే నిరుద్యోగం తక్కువగా వుందని, భారత్ లో నిరుద్యోగం 3.3 శాతం మాత్రమేనని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ సహాయమంత్రి శ్రీ భగవంత్ ఖూబా అన్నారు. హైదరాబాద్ లోని ఆర్టీసీ కళా భవన్ లో నిర్వహించిన రోజ్ గార్ మేళా లో కేంద్రమంత్రి దాదాపు 135 మంది యువతకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఏయిమ్స్, పవర్ గ్రిడ్, ఒఎఐ, కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు, బ్యాంక్ అఫ్ బరోడా లాంటి ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగాలు పొందిన తెలుగు రాష్ట్రాలకు చెందిన యువత ఈ సందర్భంగా నియామక పత్రాలు కేంద్ర మంత్రి నుండి అందుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఖూబా మట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదేళ్ళలో పారదర్శక విధానాల ద్వారా చేపట్టిన చర్యల కారణంగా ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేని విధంగా ఉఆఖ 7.5 శాతానికి పెరిగిందనీ, ద్రవ్యోల్బణం 4.2 కు తగ్గిందని అన్నారు. గత తొమ్మిదేళ్ళలో పేదల జీవితాలు మెరుగుపడ్డాయనీ, 15 కోట్ల మంది ప్రజలు దారిద్ర్య రేఖ పైకి వచ్చారన్నారు. ముద్రా యోజన ద్వారా 40 కోట్లమందికి రుణాలు లభించగా ఎక్కువ మంది మహిళలే లబ్దిపొందారని, నాలుగు కోట్ల మంది పేదలకు ఇళ్ళు, 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించి ఇచ్చినట్లు చెప్పారు.

పేదల జనధన్ ఖాతాలలో లక్ష తొంభై వేల కోట్ల రూపాయిలు జమ అయ్యాయని, ప్రత్యక్ష నగదు బదిలీ (ఆఐ) ద్వారా పేదలకు ఇస్తున్న ప్రతి రూపాయీ వారికే అందుతోందని చెప్పారు.

ప్రధానమంత్రి దార్శనికతతో 'సబ్ కా సాత్' నినాదంతో దేశం ప్రగతిశీల దేశంగా పురోగవి ్స్తోందన్నారు.మరే దేశంలో లేని విధంగా భారత్ లో 92 కోట్లమంది 18- 59 ఏళ్ళ మధ్య ప్రజలున్నారని చెబుతూ, .మానవ వనరులను గరిష్టంగా ఉపయోగించుకుంటూ, 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందన్నారు.

కేంద్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా అమలుచేస్తున్న విధానాల వల్ల నిరుద్యోగం గణనీయంగా జాతీయ స్థాయిలో దాదాపు 4 శాతానికి తగ్గిందని, అయితే తెలంగాణా లో మాత్రం నిరుద్యోగం 7.5 శాతం ఉందన్నారు. అవినీతికి తావు లేకుండా, ఏడాదిలో 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తూ కేంద్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కస్టమ్స్ డిపార్ట్మెంట్ చీఫ్ కమిషనర్ సందీప్ ప్రకాష్, కమిషనర్ సంగీత , ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఢిల్లీ విమానాశ్రయంలో రూ 10 పదికోట్ల విలువైన కరెన్సీ పట్టివేత

న్యూఢిల్లీ, జులై 22:ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు భారీగా విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ చరిత్రలోనే తొలిసారిగా రూ.10 కోట్ల విలువైన విదేశీ నోట్లను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ముగ్గురు తజికిస్థాన్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురిలో ఓ మైనర్ కూడా ఉన్నాడని కస్టమ్స్ అధికారులు తెలిపారు.

లగేజీలో ఉంచిన బూట్లలో విదేశీ కరెన్సీని దాచి ఉంచినట్లు సమాచారం. నిందితులు ఇస్తాంబుల్‌కు విమానం ఎక్కేందుకు వెళ్తుండగా అధికారులు అడ్డుకున్నారు. వారి బ్యాగేజీని చెక్ చేయగా కట్టల కొద్దీ నోట్లు బయటపడ్డాయి. వాటిని లెక్కించగా.. రూ.10.6 కోట్లు (7.20 లక్షల డాలర్లు లేదా 4. 66 లక్షల యూరోలు) ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు కస్టమ్స్ శాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నామని, విచారణ జరుగుతోందని చెప్పింది. ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు.

శాటిలైట్ ద్వారా పంటల మ్యాపింగ్

న్యూఢిల్లీ, జులై 22:పంటల ఉత్పత్తి అంచనా, కరువు అంచనాలకు సంబంధించిన ప్రభుత్వం వివిధ ప్రాజెక్టులను అమలు చేస్తోంది. ఇందులో ఉపగ్రహ చిత్రాల వాడకం వంటి కార్యక్రమాలు కూడా ఉన్నాయి. ఇందుకోసం అంతరిక్షం, వ్యవసాయ వాతావరణ శాస్త్రం మరియు భూమి ఆధారితం వ్యవసాయ పంటల అంచనాల పరిశీలన (ఫసల్) ప్రాజెక్ట్‌ని ఉపయోగిస్తోంది. పంట ఉత్పత్తి, క్షేత్ర పంటల అంచనా, వ్యవసాయ కరువు అంచనా కోసం జాతీయ వ్యవసాయ కరువు అంచనా మరియు పర్యవేక్షణ వ్యవస్థను (ఎన్ఏడీఏఎంఎస్) వినియోగిస్తోంది. ఫసల్ మరియు ఎన్ఏడీఏఎంఎస్లను మహాలనోబిస్ నేషనల్ క్రాప్ ఫోర్‌కాస్ట్ సెంటర్ (ఎం.ఎన్.సి.ఎఫ్.సి) వ్యవసాయం డ రైతుల సంక్షేమ శాఖ అటాచ్డ్ ఆఫీస్ ద్వారా అమలు చేస్తారు. ప్రస్తుతం, వరి, గోధుమలు, రబీ పప్పులు, రాప్‌సీడ్ డ ఆవాలు, రబీ, జొన్న, పత్తి, జనపనార, తురుము మరియు చెరకు అనే తొమ్మిది పంటలు ఫసల్ ప్రాజెక్ట్‌లో ఉన్నాయి. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పి.ఎం.ఎఫ్.బి.వై) కి సాంకేతిక మద్దతుతో సహా పంట కోత ప్రయోగాల కోసం స్మార్ట్ శాంప్లింగ్ (సీసీఈలు), దిగుబడి డ ప్రాంత వివాద పరిష్కారం వంటి పీఎంఎఫ్బీఐ కింద వివిధ కార్యాచరణ అనువర్తనాల కోసం కూడా ఉపగ్రహ చిత్రాలు ఉపయోగించబడుతున్నాయి. ఎం.ఎన్.సి.ఎఫ్.సి. వివిధ భౌగోళిక-ప్రాదేశిక పరిష్కారాలు, సేవలను అభివృద్ధి చేయడం మరియు పెంచడంపై ఇస్రో, పరిశ్రమతో కలిసి పని చేస్తోంది. ఇటీవల, ఎం.ఎన్.సి.ఎఫ్.సి. మరియు ఫిక్సల్ స్పేస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ మధ్య ఒక అవగాహన ఒప్పందం సంతకం చేయబడింది.

కార్గిల్ వీరుడిగా దేశం కోసం పోరాడాను..కానీ భార్యను కాపాడు కోలేకపోయాను

ఇంఫాల్ జూలై 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: 'కార్గిల్ వీరుడిగా దేశం కోసం పోరాడాను. కానీ భార్యను కాపాడుకోలేకపోయాను' అని మణిపూర్‌లో నగ్నంగా ఊరేగించిన ఒక మహిళ భర్త ఆవేదన వ్యక్తం చేశాడు. అస్సాం రెజిమెంట్‌లో సుబేదార్‌గా పనిచేసిన మాజీ సైనికుడు, మే 4న జరిగిన అమానుష సంఘటన గురించి మీడియాతో మాట్లాడాడు. తన జీవితంలో అత్యంత బాధాకరమైన సంఘటన అని పేర్కొన్నాడు. కొందరు వ్యక్తులు జంతువుల మాదిరిగా గుంపుగా వచ్చి తమ వారిపై దాడి చేసినట్లు చెప్పాడు. తమ వర్గాన్ని చంపేందుకు వారు ఆయుధాలతో వచ్చారని, మహిళలను తమ వెంట తీసుకెళ్లి బలవంతంగా బట్టలు విప్పించి నగ్నంగా ఊరేగించారని వాపోయాడు. తమ గ్రామంపై మూక దాడి చేయడంతో ప్రాణాలు కాపాడుకునేందుకు అంతా తలో దారిలో పరుగులు తీసినట్లు తెలిపాడు. ఈ నేపథ్యంలో తన భార్య నుంచి తాను వేరైనట్లు చెప్పాడు. మరికొందరితో కలిసి అడవిలో దాక్కున్న తన భార్యను వారు గుర్తించి అమానుషంగా ప్రవర్తించారని వాపోయాడు.కాగా, తాను కార్గిల్ యుద్ధంలో పాల్గొన్నానని, దేశం కోసం పోరాడానని ఆ మాజీ సైనికుడు తెలిపాడు. ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్‌లో భాగంగా శ్రీలంకకు కూడా వెళ్లినట్లు చెప్పాడు. 'నేను దేశాన్ని రక్షించాను.. కానీ నా భార్యను, తోటి గ్రామస్తులను రక్షించలేకపోయాను' అని ఆవేదన వ్యక్తం చేశాడు. కార్గిల్ యుద్ధాన్ని చూసిన తాను, ఆ తర్వాత ఆర్మీ నుంచి రిటైర్డ్ అయినట్లు తెలిపాడు. అయితే ప్రస్తుతం తన సొంత ఊరు యుద్ధభూమి కంటే ప్రమాదకరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశాడు. పోలీసులు అక్కడే ఉన్నప్పటికీ ఏమీ చేయలేకపోయారని విమర్శించాడు. ఇలాంటి అమానుష సంఘటనలు మరిన్ని జరుగవచ్చని ఆందోళన చెందాడు. ఇళ్లను తగులబెట్టి తమవారి పట్ల అమానుషంగా ప్రవర్తించిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆ మాజీ సైనికుడు డిమాండ్ చేశాడు.

చిరుధాన్యాలకు ప్రచారం

న్యూఢిల్లీ, జులై 22:రెస్టారెంట్లు, హోటళ్లలో చిరుధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ వివిధ చర్యలు తీసుకుంటోంది. చిరుధాన్యాల రుచుల కేంద్రాలను నెలకొల్పడం, చిరుధాన్యాలతో వండిన వంటల ఆరోగ్య ప్రయోజనాల గురించి భారతీయ డ అంతర్జాతీయ స్థాయి చెఫ్‌లకు అవగాహన కల్పించడం, హోటల్ సంఘాలు డ హోటల్ గ్రూపులతో సమావేశాలు నిర్వహించడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టింది. చిరుధాన్యాల వినియోగం, ప్రయోజనాల గురించి అన్ని హోటల్ చైన్‌లు, రెస్టారెంట్లలో పని చేస్తున్న ప్రముఖ భారతీయ చెఫ్‌లకు కూడా అవగాహన కల్పించడం జరుగుతోంది. చిరుధాన్యాలకు ఉన్న ప్రత్యేక ప్రయోజనాల కారణంగా, దేశీయ, ప్రపంచ డిమాండ్‌ను సృష్టించడం, వాతావరణాన్ని తట్టుకునే పంటలను ప్రోత్సహించడం, ఉత్పత్తి, వినియోగం, ఎగుమతులను పెంచడానికి కార్యక్రమాలు, కార్యశాలలు, సమావేశాలు, రోడ్ షోలు, కిసాన్ మేళాలు వాటివి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తూ, అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం (ఐవైఎం)- 2023ని జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో జరుపుతోంది.ఐవైఎం 2023 లక్ష్యాలను సాధించడానికి, ప్రపంచవ్యాప్తంగా భారతీయ చిరుధాన్యాలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు, రైతులు, అంకుర సంస్థలు, ఎగుమతిదార్లు, చిల్లర వ్యాపారాలు, హోటళ్లు, భారత రాయబార కార్యాలయాలు మొదలైన వాటితో వ్యవసాయ డ రైతు సంక్షేమ విభాగం చురుగ్గా సమన్వయం చేపడుతోంది. కేంద్ర ప్రభుత్వంలోని 24 మంత్రిత్వ శాఖలు/విభాగాలు, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, విదేశాల్లోని భారతీయ సంస్థలు చిరుధాన్యాల విలువ గొలుసును మెరుగుపరచడం, ఐవైఎంపై అవగాహన కల్పించడం కోసం మిల్లెట్‌లపై రెండు వారాల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నాయి.మహిళా రైతులు, గృహిణులు, విద్యార్థులు, యువ పారిశ్రామికవేత్తలకు విలువ ఆధారిత చిరుధాన్యాల ఆహార ఉత్పత్తులు, రోజువారీ వంటలు మొదలైన వాటి తయారీపై హైదరా బాద్ లోని ఇక్రా-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) శిక్షణను అందిస్తోంది, వారి స్వయంఉపాధికి మద్దతుగా నిలుస్తోంది. ఈ సంస్థ, చిరుధాన్యాల ఆహారాల కోసం "రెడీ టు ఈట్", "రెడీ టు కుక్" సహా 67 విలువ ఆధారిత సాంకేతికతలను అభివృద్ధి చేసింది. ''ఈట్‌రైట్'' నినాదంతో చిరుధాన్యాల ఆహార పదార్థాల బ్రాండింగ్ చేస్తోంది.

24 నుంచి ఎంసెట్ ఇంజినీరింగ్ రెండో విడుత కౌన్సెలింగ్

-24 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లు ఎంపిక

-27న సీట్లను ఫ్రీజ్.. ఈ నెల 31న సీట్లను కేటాఇంపు

-ఈ నెల 31 నుంచి ఆగస్టు 2 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్ట్.., ట్యూషన ఫీజు చెల్లింపు

హైదరాబాద్ జూలై 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఎంసెట్ ఇంజినీరింగ్ రెండో విడుత కౌన్సెలింగ్ ఈ నెల 24 నుంచి ప్రారంభంకానుంది. ఇప్పటికే మొదటి విడుత కౌన్సెలింగ్ పూర్తికాగా, ఈ నెల 16న సీట్లను కేటాయించారు. మొదటి విడుతలో సీట్లు పొందిన విద్యార్థులకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు 23వ తేదీ వరకు అవకాశం కల్పించారు.దీంతో ఈ నెల 24 నుంచి రెండో విడుత కౌన్సెలింగ్ ప్రారంభించనున్నారు. విద్యార్థులు ఈ నెల 24, 25 తేదీల్లో ఆన్‌లైన్‌లో తమ సమాచారాన్ని పొందుపరిచి, ప్రాసెసింగ్ ఫీజును చెల్లించి, స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు. ఈనెల 26న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. 24 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చు. 27న సీట్లను ఫ్రీజ్ చేయనుండగా, ఈ నెల 31న సీట్లను కేటాయిస్తారు. సీట్లు పొందిన వారు ఈ నెల 31 నుంచి ఆగస్టు 2 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్ట్ చేయడంతో పాటు, ట్యూషన ఫీజు చెల్లించవచ్చు.మొదటి విడుత కౌన్సెలింగ్‌లో మొత్తం 173 కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 82,666 సీట్లుండగా, మొదటి విడుతలోనే 70,665 సీట్లు కేటాయించారు. మరో 12,001 సీట్లు మిగిలి ఉండగా, వీటిని రెండో విడుత కౌన్సిలింగ్‌లో భర్తీచేస్తారు. అంతేకాకుండా మొదటి విడుతలో సీట్లు పొందిన వారు ట్యూషన్ ఫీజు చెల్లించని పక్షంలో ఆయా సీట్లు రద్దయినట్లుగా భావించి, వాటిని రెండో విడుత కౌన్సెలింగ్‌కు బదిలీ చేస్తారు. దీంతో రెండో విడుతలో కేటాయించే సీట్ల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయి

మణిపూర్ అకృత్యం పై నైతిక బాధ్యత వహించి ఆ రాష్ట్ర సీఎం రాజీనామా చేయాలి

- విప్లవ మహిళా సంఘం నాయకులు సంపంగి పద్మ క్క డిమాండ్

సంఘా రెడ్డి జూలై 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మణిపూర్ లోని కాంగ్ పొక్సి జిల్లాలో కుకి తెగకు చెందిన ఈ ద్దరు ఆదివాసీ తెగకు చెందిన మహిళాలను నగ్నంగా ఊరేగించి లైగికంగ దాడి చేసినా దుండగులను కటినంగా శిక్షినీచలని విప్లవ మహిళా సంఘం నాయకులు సంపంగి పద్మ క్క డిమాండ్ చేశారు. ఈ ఘటనకు నైతిక బాద్యత వహించి ఆ రాష్ట్ర సీఎం రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేసారు.మణిపూర్ అకృత్యాలు, మహిళపై ,అత్యాచారాలు,ఆదివాసీల పై దాడులు నిరసిస్తూవిప్లవ మహిళా సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సంపంగి పద్మ క్క మాట్లాడుతూ బీజేపీ ,ఆర్ఎస్ఎస్ ,సంస్థలు స్త్రీ లను మగ వారికి బానిసలుగా మార్చే మనుధర్మ శాస్త్రం ప్రకారం చూస్తుందని, అందుకే బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మహిళా లా పై దాడులు ,మానభంగాలు,హింసలు పెరిగి పోయాయని ఆమె ఆందోళన వ్యక్తం చేసారు. మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని ,దుండగులను కటినంగా శిక్షిచలని ఆమె రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసారు.మహిళల కుటుంబా లకు నాయ్యం చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో తీవ్ర పరిణామా లు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరుణ, కుమారి,షేక్ బేగం, సుజతరెడ్డి, స్వాతి,మంజుల, పాల్గొన్నారు

మున్సిపాలిటీల అభివృద్ధికి సంగారెడ్డి 20 కోట్లు, సదాశివపేటకు 20 కోట్ల రూపాయల ప్రభుత్వం నిధులు మంజూరు- చింతా ప్రభాకర్

సంగారెడ్డి, జూలై 22 (నేటి నిజం ప్రతినిధి): టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల నుంచి సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలకు రూ. 20కోట్ల చొప్పున నిధులు కేటాయించారని చింత ప్రభాకర్ తెలిపారు. సంగారెడ్డి మున్సిపాలిటీకి గతంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు రూ. 50 కోట్లు మంజూరు చేశారు. రూ.50 కోట్లతో సంగారెడ్డి మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతుంది అని, దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలు ఆ నిధులతో పరిష్కారం దొరికిందని తెలిపారు. సంగారెడ్డి మున్సిపాలిటీ పై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్ మరియు మంత్రి హరీష్ రావులకు చింతా ప్రభాకర్ కృతజ్ఞతలు తెలియజేసారు.

పారదర్శకంగా, నిష్పక్షపాతంగా యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది :కేంద్రమంత్రి శ్రీ కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, జులై 22:అంకిత భావంతో పని చేసి దేశాభివృద్ధికి యువత తోడ్పడాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

సికింద్రాబాద్ లోని రైల్ కళారంగ్ లో ఈరోజు జరిగిన రోజ్ గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖల్లో నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ వేగంగా,పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నియామక ప్రక్రియ జరిగేలా చూడడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకంగా ఉంటుంది అని శ్రీ కిషన్ రెడ్డి అన్నారు. దీనిని గుర్తించి యువత విధులు చిత్తశుద్ధితో నిర్వర్తించడానికి కృషి చేయాలని ఆయన సూచించారు.

కేంద్ర ప్రభుత్వం కొత్త పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించిందని శ్రీ కిషన్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యల వల్ల ప్రైవేటు రంగంలో కొత్త ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. తమ కలలను సాకారం చేసుకునేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్నియువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 10 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ లక్ష్యంగా నిర్ణయించారని శ్రీ కిషన్ రెడ్డి తెలిపారు.దీనిలో భాగంగా ప్రతి నెలా 70-80 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తూ నియామక పత్రాలు అందిస్తున్నామని ఆయన వివరించారు. ఇందుకోసం ప్రతి నెలా రోజ్ గార్ మేళా నిర్వహిస్తున్నామని, ప్రధాని స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని అభ్యర్థులతో మాట్లాడుతున్నారని మంత్రి తెలిపారు.ఎస్బీఐ, జీఎస్ఐ, ఇండియా పోస్ట్, రైల్వే, ఎఫ్సీఐ, ఎంహెచ్ఏ, ఇండియా పోస్ట్ వంటి 11 కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో నియమితులైన 176 మంది అభ్యర్థులకు కేంద్ర మంత్రి నియామక పత్రాలను అందజేశారు.కార్యక్రమంలో కొత్తగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు, ఆదాయపు పన్ను శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ (ఏపీ మరియు టీఎస్) శ్రీమతి మిథాలీ మధుస్మిత ఇతర ఆదాయపు పన్ను శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు

బోనాల జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి

హైదరాబాద్, జులై 22:ఉప్పల్ డివిజన్ లోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయం పరిసరం ప్రాంతంలో రేపు ఉప్పల్లో జరగబోయే బోనాల పండుగ జాతర సందర్భంగా ఏర్పాట్లను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఉప్పల్ ప్రధాన రహదారి నుండి దేవాలయం వరకు రోడ్లపైన గుంతలు లేకుండా కాంక్రీట్ రోబో సాండ్ వేయించి గుంతలను పూడ్చివేయాలని, దేవాలయం పరిసర ప్రాంతమంతా శుభ్రం చేయాలని, దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, డీఈ నిఖిల్ రెడ్డి, ఎస్ డబ్ల్యూ డి ఈ చందన, ఉప్పల్ గ్రామ పెద్దలు మేకల శివారెడ్డి, పోగుల దయాకర్ రెడ్డి, సల్ల రాజిరెడ్డి, బిక్కుమల్ల అంజయ్య గుప్తా, కుమ్మరి నారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, వేముల సంతోష్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డి, పంగ మహేందర్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి, నయా వెంకట్రావు, అన్య వెంకటేష్, వీరేష్, స్వీట్ హౌస్ రాజు, పల్లె నర్సింగరావు ఈరెల్లి రవీందర్ రెడ్డి, వంశీ తిరుమలేష్ జెసిబి రాజు ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రీమియం వసూలు, బీమా క్లెయిములు

న్యూఢిల్లీ, జులై 22: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై) కింద 2016-17 నుంచి 2022-23 వరకు బీమా కంపెనీలు, అవి చెల్లించిన క్లెయిములు, బీమా కంపెనీలు సేకరించిన స్థూల ప్రీమియం వివరాలు సంవత్సరాల వారీగా, కంపెనీలవారీగా, రాష్ట్రాల వారీగా అనెక్చర్‌లో ఇవ్వడం జరిగింది. ఆమోదయోగ్యమైన క్లెయిముల గనణ కోసం పంట దిగుబడి/ పంట నష్టాన్ని అంచనా వేయడానికి సంబంధించిన అన్ని ప్రధాన పనులను సంబంధిత రాష్ట్రప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులతో కూడిన తో కూడిన జాయింట్ కమిటీ నిర్వహిస్తుంది. అయితే, పిఎంఎఫ్‌బివై అమలు సందర్భంలో క్లెయిముల చెల్లింపులు చేయకపోవడం, చెల్లింపులలో జాప్యం గురించి కొన్ని బీమా కంపెనీలపై ఫిర్యాదులు, బ్యాంకులు బీమా ప్రతిపాదనలను తప్పుగా / ఆలస్యంగా ఇవ్వడం వల్ల తక్కువ క్లెయిముల చెల్లింపులు; దిగుబడి డేటాలో వ్యత్యాసం ఉ రాష్ట్ర ప్రభుత్వం, బీమా కంపెనీల మధ్య అనంతర వివాదాలు; రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులను అందించడంలో జాప్యం, బీమా కంపెనీలలో తగినంత మంది సిబ్బందిని నియమించ కపోవడం తదితర ఫిర్యాదులు గతంలో దేశ వ్యాప్తంగా అందుకోవడం జరిగింది. అనేక ఫిర్యాదులను తగినవిధంగా పరిష్కరించడం జరిగింది.

పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది కనుక, బీమా చేసుకున్న రైతుల క్లెయిములకు సంబంధించిన ఫిర్యాదులు/ ఇబ్బందులను పరిష్కరించేందుకు సవరించిన పథకపు కార్యాచరణ మార్గదర్శకాలలో స్థరీకరించిన ఫిర్యాదుల పరిష్కార మెకానిజం, అంటే జిల్లా స్థాయి ఫిర్యాదుల పరిష్కార కమిటీ (డిజిఆర్‌సి), రాష్ట్ర స్థాయి ఫిర్యాదుల పరిష్కార కమిటీ (ఎస్‌జిఆర్‌సి)లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలకు ఫిర్యాదులు/ ఇక్కట్లు వినేందుకు నిర్ణీత ప్రకారం వాటిని పరిష్కరించేందుకు కార్యాచరణ మార్గదర్శకాలలో వివరించిన విధంగా వివరణాత్మక ఆదేశం ఇవ్వడం జరిగింది.

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ-అంకుర సంస్థలకు ప్రోత్సాహం

న్యూఢిల్లీ, జులై 22:కేంద్ర వ్యవసాయం ఉ రైతుల సంక్షేమ విభాగం (డీఏఎఫ్‌డబ్ల్యూ), రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై) కింద, 'ఆవిష్కరణలు ఉ వ్యవసాయ-అంకుర సంస్థల అభివృద్ధి' కార్యక్రమాన్ని 2018-19 నుంచి అమలు చేస్తోంది. ఆర్థిక సాయం అందించడం ద్వారా నూతన ఆవిష్కరణలు, వ్యవసాయ వ్యవస్థాపకతను ప్రోత్సహించడం, దేశంలో ఇంక్యుబేషన్ వ్యవస్థను పెంపొందించడం దీని లక్ష్యం. అంకుర సంస్థలకు ప్రోత్సాహం సహా ఈ కార్యక్రమం అమలు కోసం దేశవ్యాప్తంగా 5 నాలెడ్జ్ పార్టనర్లు (కేపీలు), 24 ఆర్‌కేవీవై వ్యవసాయ-వ్యాపార ఇంక్యుబేటర్లను (ఆర్-ఏబీఐలు) ఈ విభాగం ఏర్పాటు చేసింది.

ఈ కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా ఏర్పాటైన నాలెడ్జ్ పార్ట్నర్లు, ఆర్‌కేవీవై వ్యవసాయ-వ్యాపార ఇంక్యుబేటర్ల వద్ద అంకుర సంస్థలు శిక్షణ పొందాయి, ఎదిగాయి. ఉత్పత్తులు, సేవలు, వ్యాపార వేదికలు మొదలైనవాటిని మార్కెట్‌లోకి తీసుకెళ్లడానికి, వ్యాపార దక్షత సాధించడానికి, ఉత్పత్తులు ఉ కార్యకలాపాలను పెంచుకోవడానికి ఈ అంకుర సంస్థలకు సాంకేతికత, ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది.

కేపీలు, ఆర్-ఏబీఐలు ఈ అంకుర సంస్థల ఉత్పత్తులు ఉ సాంకేతిక ధృవీకరణ, గుర్తింపు కోసం దేశంలోని వివిధ సంస్థలతో అంకుర సంస్థలను అనుసంధానిస్తూ ప్రోత్స హిస్తున్నాయి. వ్యవసాయ-అంకుర సంస్థల సమావేశాలు, ప్రదర్శనలు, వెబినార్లు, కార్యశాలలు సహా వివిధ జాతీయ స్థాయి కార్యక్రమాలను భారత ప్రభుత్వం నిర్వహిస్తోంది. తద్వారా, వ్యవసాయ-అంకుర సంస్థలకు ప్రోత్సాహం కోసం వివిధ వర్గాలతో వాటిని అనుసంధానించే వేదికగా నిలుస్తోంది.

ఈ కార్యక్రమం కింద, ఆలోచన దశలో రూ.5 లక్షల వరకు, సంస్థ ఎదిగే దశలో రూ.25 లక్షల వరకు ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం కింద ఇప్పటి వరకు 1176 వ్యవసాయ-అంకుర సంస్థలకు రూ.75.25 కోట్ల ఆర్థిక సాయం అందింది.

వ్యవసాయ-అంకుర సంస్థలు స్థాపించేలా యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి 2023-24 నుంచి ఐదేళ్ల వరకు రూ.500 కోట్లతో 'యాక్సిలరేటర్ ఫండ్' ఏర్పాటు ప్రతిపాదనను భారత ప్రభుత్వం ఆమోదించింది. దేశంలోని వ్యవసాయ వ్యవస్థను ఆధునీకరించే సాంకేతికతలను తీసుకువచ్చే అంకుర సంస్థలను పెంచేందుకు ఈ నిధి ఉపయోగపడుతుంది.

యాక్సిలరేటర్ ఫండ్ కార్యక్రమం కింద 2023-24లో వివిధ కార్యకలాపాలు చేపడతారు. సంస్థాగత యంత్రాంగం ఉ కార్యాచరణ మార్గదర్శకాల రూపకల్పన, వ్యవసాయం ఉ అనుబంధ రంగాల్లో సమస్యల గుర్తింపు, అధిక ప్రభావం ఉ వినూత్న పరిష్కారాలు కలిగిన వ్యవసాయ-అంకుర సంస్థల ఎంపిక, ఎంచుకున్న వ్యవసాయ-అంకుర సంస్థలను ప్రోత్సహించడం ఉ సామర్థ్యం పెంపు కోసం సాంకేతిక, ఆర్థిక సాయం అందించడం వంటివి ఆ కార్యకలాపాల్లో కొన్ని.

కేంద్ర వ్యవసాయ ఉ రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ఈ రోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారాన్ని వెల్లడించారు.

భావి తరాల బంగారు భవితకు 'గ్రీన్ ఇండియా ఛాలెంజ్'- నోబుల్ గ్రహీత సత్యర్థి

హైదరాబాద్, జులై 22: భావి తరాల బంగారు భవితకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అని నోబుల్ అవార్డు గ్రహీత కె సత్యర్థి అన్నారు. ఆయన ఈరోజు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో ఎంపి సంతోష్ కుమార్ తో కలసి పాల్గొని మొక్కలు నాటారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు, గ్రీనరీని పెంపొందించేందుకు బిఆర్ఎస్ ఎంపి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు.. ప్రతి ఇంటితో పాటు గ్రామాలు, పట్టణాలు, నగరాలలో ప్రజలు స్వచ్ఛందంగా మొక్కలు నాటాలని ఆయన పిలుపు ఇచ్చారు.. మనం నాటే ప్రతి మొక్క భవిష్యత్ తరాలకు బాసటగా ఉంటుందని అన్నారు..

పిఎం-కిసాన్ యోజన అమలు

న్యూఢిల్లీ, జులై 22: గృహ అవసరాలు సహా వ్యవసాయ, సంబంధిత కార్యకలాపాలకు సంబంధించిన ఖర్చుల కోసం కొన్ని మినహాయింపు ప్రమాణాలకు లోబడి దేశవ్యాప్తంగా సేద్యం చేయదగిన భూములను కలిగి ఉన్న రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఉద్దేశించిన కేంద్ర ప్రభుత్వ రంగ పథకం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం- కిసాన్). ఈ పథకం కింద వార్షికంగా మూడు సమాన విడతలలో రూ. 2000/- చొప్పున రూ. 6000ను ఆధార్ అనుసంధానిత రైతుల బ్యాంకు ఖాతాలకు ప్రత్యక్షంగా బదిలీ చేస్తారు.

పిఎం- కిసాన్ పథకం కింద అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారి నరైన, ధృవీకరించిన డేటాను పిఎం-కిసాన్ పోర్టల్‌పై అప్‌లోడ్ చేసే బాధ్యత ఆయా రాష్ట్ర/ కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాలది. అనంతరం, ఈ డేటా ఆధార్/ పిఎఫ్ఎంఎస్/ ఆదాయపు పన్ను సహా పలు స్థాయిల్లో ధృవీకరణకు, క్రమబద్ధీకరణకు లోనవుతుంది. ఈ ధృవీకరణ, క్రమబద్ధీకరణ తరువాత, అర్హులైన లబ్ధిదారులకు డిబిటి ద్వారా ఆధార్‌తో అనుసంధానమైన వారి ఖాతాలలో వేయడం జరుగుతుంది. వివిధ విడతల్లో 11 కోట్ల లబ్ధిదారు రైతులకు రూ. 2.42 లక్షల కోట్లను పిఎం-కిసాన్ పథకం కింద పంపిణీ చేశారు.

భూమిని కలిగి ఉన్న రైతులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. పిఎం-కిసాన్ పోర్టల్‌లో భూమి వివరాలు అప్‌లోడ్ చేసిన రైతుల సంఖ్య 9,53 కోట్లపైన ఉంటుంది. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం-కిసాన్) యోజన కింద నమోదు చేసుకున్న రైతుల రాష్ట్రాల వారీ వివరాలు అనెక్చర్1లో ఇవ్వడం జరిగింది.

రాష్ట్రాల వారీగా పిఎం-కిసాన్ యోజన కింద లబ్ధి పొందిన రైతుల వివరాలు అనెక్చర్-2లో పొందుపరచడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర/ కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాలు అందించిన భూమి, ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాల వివరాలు ఇచ్చిన రైతులందరూ కూడా ఈ పథకం కింద లబ్ధి పొందవచ్చు.

పిఎం-కిసాన్ యోజన కింద నోయువర్ కస్టమర్ (కెవైసి) పెండింగ్‌లో ఉన్న రైతుల సంఖ్య రాష్ట్రాల వారీగా అనెక్చర్ 3లో ఇవ్వడం జరిగింది.

పాల ట్యాంకర్-కారు ఢీ - ముగ్గురు దుర్మరణం

అమరావతి, జులై 22:ప్రకాశం జిల్లా మార్టూరు మండలం కొనంకిలో రోడ్డు ప్రమాదం జరిగింది. జాతీయ రహదారిపై పాల ట్యాంకర్‌ను కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు.

మృతుల వివరాలు సేకరిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతివేగాల వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. నిదానంగా ప్రయాణాలు చేస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని చెప్పారు. కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకుని వాహనాలు నడపాలనిడ్రైవర్లకు పోలీసులు సూచించారు.

జాతీయ రోజ్ గార్ మేళానుద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, జులై 22:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాతీయ రోజ్ గార్ మేళాను ఉద్దేశించి ప్రసంగించారు. వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలలో కొత్తగా ఎంపికైన వారికి 70,000 కి పైగా నియామక పత్రాలను (అపాయింట్మెంట్ లెటర్స్) ను పంపిణీ చేశారు.

రెవెన్యూ, ఫైనాన్షియల్ సర్వీసెస్, తపాలా శాఖ, పాఠశాల విద్య, ఉన్నత విద్య, రక్షణ, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, జలవనరులు, పర్సనల్ అండ్ ట్రైనింగ్, హోం మంత్రిత్వ శాఖ సహా వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలలో వివిధ ఉద్యోగాలకు దేశమంతటి నుంచి వీరు ఎంపికయ్యారు.

ప్రధాని ప్రసంగం సందర్భంగా దేశవ్యాప్తంగా 44 ప్రాంతాలు మేళాతో అనుసంధానమయ్యాయి.

ప్రధాన మంత్రి మేళానుద్దేశించి ప్రసంగిస్తూ, కొత్తగా ఉద్యోగాలలో చేరబోతున్న యువతకు మాత్రమే నేడు చిరస్మరణీయ రోజు కాదని, 1947లో తొలిసారిగా ప్రస్తుత రూపం లో తిరంగా ను రాజ్యాంగ సభ ఆమోదించిన రోజు కావడంతో ఇది దేశానికి కూడా చారిత్రాత్మకమైన రోజు అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ ముఖ్యమైన రోజున కొత్తగా నియమితులైన వారికి ప్రభుత్వ సర్వీసులకు అపాయింట్ మెంట్ లెటర్ అందుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని, వారంతా దేశం పేరును ముందుకు తీసుకెళ్లాలని ప్రధానమంత్రి పిలుపు ఇచ్చారు. భారతదేశం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న సమయంలో వికసిత భారత్ లక్ష్యానికి దోహదపడే అవకాశం కొత్తగా నియమితులైన వారికి వారి శ్రమ, అంకితభావం ఫలితంగానే లభించిందని ఆయన చెప్పారు.

ఈ సందర్భంగా రిక్రూట్ అయిన వారికి, చేసుకున్న వారికి, వారి కుటుంబ సభ్యులకు ప్రధాన మంత్రి అభినందనలు తెలిపారు.

ఆజాదీ కా అమృత్ కాల్ లో భారతదేశాన్ని ' వికసిత్ భారత్'గా మార్చాలని ప్రతి పౌరుడు సంకల్పం తీసుకున్నారని ప్రధాని అన్నారు. రాబోయే 25 సంవత్సరాలు కొత్త ఉద్యోగులకు, దేశానికి చాలా కీలకమని ఆయన నొక్కిచెప్పారు, ఎందుకంటే ఇటీవలి సంవత్సరాలలో ప్రపంచ దేశాలకు భారతదేశం పట్ల పెరిగిన విశ్వాసం, ప్రాముఖ్యత, ఆకర్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

ప్రపంచంలో 10వ స్థానం నుంచి 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. చాలా మంది ఆర్థిక నిపుణులు చెబుతున్నట్లుగా భారత్ ప్రపంచంలోని టాప్ త్రీ ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా మారబోతోందని ఆయన పునరుద్ఘాటించారు. ప్రపంచంలో టాప్ త్రీ ఆర్థిక వ్యవస్థ గా ఎదగడం భారత్ కు ఒక గొప్ప విజయం అవుతుందని ప్రధాన మంత్రి అన్నారు. ఇది అన్ని రంగా ల్లోనూ ఉపాధి అవకాశాలను పెంచుతుందని, సామాన్య ప్రజల ఆదాయాన్ని కూడా పెంచుతుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. అమృత్ కాల్ లో దేశానికి సేవ చేసే సువర్ణావకాశం కొత్త అధికారులకు లభించిందని, ప్రభుత్వం రిక్రూట్ చేసుకోవడానికి ఇంతకంటే మంచి సమయం మరొకటి ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు సేవ చేయడం, వారి సమస్యలను పరిష్కరించి జీవన సౌలభ్యాన్ని పెంపొందించడం, వికసిత భారత్ లక్ష్యాలకు అనుగుణంగా తమను తాము అనుసంధానం చేసుకోవడం వారి ప్రాధాన్యాంశాలుగా కావడంతో ఇది దేశానికి కూడా చారిత్రాత్మకమైన రోజు అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ ముఖ్యమైన రోజున కొత్తగా నియమితులైన వారికి ప్రభుత్వ సర్వీసులకు అపాయింట్ మెంట్ లెటర్ అందుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని, వారంతా దేశం పేరును ముందుకు తీసుకెళ్లాలని ప్రధానమంత్రి పిలుపు ఇచ్చారు. భారతదేశం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న సమయంలో వికసిత భారత్ లక్ష్యానికి దోహదపడే అవకాశం కొత్తగా నియమితులైన వారికి వారి శ్రమ, అంకితభావం ఫలితంగానే లభించిందని ఆయన చెప్పారు.

ఈ సందర్భంగా రిక్రూట్ అయిన వారికి, చేసుకున్న వారికి, వారి కుటుంబ సభ్యులకు ప్రధాన మంత్రి అభినందనలు తెలిపారు.

ఆజాదీ కా అమృత్ కాల్ లో భారతదేశాన్ని ' వికసిత్ భారత్'గా మార్చాలని ప్రతి పౌరుడు సంకల్పం తీసుకున్నారని ప్రధాని అన్నారు. రాబోయే 25 సంవత్సరాలు కొత్త ఉద్యోగులకు, దేశానికి చాలా కీలకమని ఆయన నొక్కిచెప్పారు, ఎందుకంటే ఇటీవలి సంవత్సరాలలో ప్రపంచ దేశాలకు భారతదేశం పట్ల పెరిగిన విశ్వాసం, ప్రాముఖ్యత, ఆకర్షణను సద్వినియోగం చేసుకోవాల

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ, జులై 22:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో కలిసి హన్మకొండ బస్టాండ్, యూత్ హాస్టల్,అర్డిఓ ఆఫీస్, ఎంఆర్ఓ ఆఫీస్ లను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా హన్మకొండ బస్ స్టాండ్ లో వర్షం నీరు చేరి ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు అని సమాచారం వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో సమస్యని పరిష్కరించాలని కోరడం జరిగింది అని తెలిపారు. అదే విధంగా ఈ రోజు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, కూడా చైర్మన్ మరియు ఇతర అధికారులతో కలిసి ఆర్డీఓ కార్యాలయం, యువత వాసతి గృహం మరియు ఎంఆర్ఓ కార్యాలయాన్ని సందర్శించి వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతంలో ఉన్న ఎంఆర్ఓ కార్యాలయాన్ని తాత్కాలికంగా ఇతర ప్రదేశానికి మార్చడం కొరకు పలు కార్యలయలను సందర్శించడం జరిగింది అన్నారు క్షేత్ర స్థాయిలో పరిశీలించి వర్షం నీరు నిలవకుండా ఎప్పటికి అప్పుడు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. విద్యుత్ తీగలు తెగడం,పాత గోడలు కూలడం వంటి ప్రమాదాలు పసిగ ట్టాలి.ప్రభుత్వం అన్నిరకాల సదుపా యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉంది అన్నారు. అధికారులు ప్రజాప్రతిని ధులు ఎప్పటికప్పుడు పరిస్థితులు పర్యవేక్షించాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సిక్త పట్నాయక్, మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, కార్పోరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి

– సీపీఐ(యం ఎల్) పార్టీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్

హైదరాబాద్ జూలై 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్):మణిపూర్ లో శాంతిని నెలకొల్పాలని సీపీఐ(యం ఎల్) పార్టీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్ చేసారు.మణిపూర్ లో జరుగుతున్న హింసా బీజేపీ,ఆర్ఎస్ఎస్ పెట్టుబడిదారీ నాయకత్వమే చేస్తున్నదని ఆరోపించారు.మణిపూర్ లో విశాలమైన అడివి ప్రాంతం కల్గి ఉన్నదని,అందులో అపారమైన కనిజా సంపద కల్గి ఉన్నది ,వీటి దోపిడీకి పెట్టుబడి దార్లు ఎదిరి చూస్తున్నరని, ఈ అల్లర్లను వారు అదను కోసం వాడుకుంటే అది వాని తెగలు, ఆదివాసీ యేతర తెగల మధ్య వైర్యం సృష్టించి బీజేపీ, ఆర్ఎస్ఎస్ ,హిందూ మతోన్మాద శక్తులు ఆకండ హిందూ రాజ్యం పేరుతో మణిపూర్ లో ఈ దారుణాలకు పాల్పడుతున్న,కేంద్రం లోని బీజేపీ,మణిపూర్ సర్కార్ ప్రేక్షకా పాత్ర వహిస్తున్నాయని విమర్శించారు.గుజరాత్ రాష్ట్రంలో దళిత ,మైనార్టీ,ఆదివాసీలపై ఇదే హింసా జరిగింది,ఇదే తరహాలో జమ్ము కాశ్మీర్లో అమలో ఉంది,ఒక్క పక్క ప్రజలను కాందిషికులుగా మార్చిఆర్ఎస్ఎస్ అనుకున్న ఆకండ హిందు దేశం వీరి లక్షం అయితే మరో పక్క సహజ సంపద అంతా అగ్రవర్ణ లా చేతుల్లో ఉండాలన్నారు. ఒకే దేశం,ఒకే ప్రజలు,ఒకే చట్టనీ ఇది ఆర్ఎస్ఎస్ బీజేపీ నినాదమని కాని శాసనం లేదు అంటే సమదాన దండో పయం ద్వారా అల్పా సంఖ్య ప్రజలనుతమ చెప్పు చేతిలో ఉంచుకోవడమే మను ధర్మ శాస్త్రం, దీనికి లో బడే బీజేపీ ఆర్ఎస్ఎస్ పలనా దేశంలో నడుస్తున్నది ఇందులో భాగమే రాజ్యాంగం లో ఉన్నా ప్రజా హక్కులను కూడా కలారస్తున్నరు.దళిత, మైరటి,ఆదివాసీ,ప్రజలను జీవించే హక్కు నుండి దూరం చేయడంలో వీరిపై దేశ వ్య ప్తంగ దాడులు చేస్తున్నారు రాజ్యాంగ పరంగా స్వతంత్ర సంస్థల ను నిర్వీర్యం చేస్తున్నారు ప్రజా హక్కుల కోసం పోరాడే సంస్థల కార్యకర్తలను అర్బన్ నక్సలైట్ ,దేశ ద్రోహులు, టేర్ర రిస్ట్ లుగా ముద్రా వేసి జైల్లో వేస్తున్నారు, నక్సలైట్ పేర్ల మీదా కాల్చి చంపతారు ఈ ఆర్ఎస్ఎస్ బీజేపీ హిందూ పా సిన్సు పాలనకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక వాదులు, కవులు, రచయితలు,కళాకారులు,ఐక్య ఉద్యమాలకు కలిసి రావాల్సిందిగా విజ్ఞప్తి ప్రబాకర్ విజ్ఞప్తి చేసారు.

అమెరికాలో బియ్యం కోసం ఎగబడ్డ ఎన్నారైలు..

న్యూ డిల్లీ జూలై 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);బాస్మతీయేతర బియ్యం ఎగుమతిపై కేంద్ర ప్రభుత్వం గురువారం నిషేధం విధించిన నేపథ్యంలో అమెరికాలో తెలుగు ప్రజలు తీవ్ర తంటాలు పడుతున్నారు. బియ్యం కొనేందుకు పలు షాపుల వద్ద ఎన్నారైలు క్యూ కట్టారు. కొన్ని చోట్ల అయితే బియ్యం కోసం ఎన్నారైలు ఎగబడ్డారు. ఒకేసారి వదుల సంఖ్యలో బియ్యం బ్యాగులు కొనుగోలు చేస్తున్నారు. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బియ్యం ఎగుమతులపై భారత ప్రభుత్వం నిషేధం ఎప్పుడు ఎత్తేస్తుందోనన్న భయంతో అవసరానికి మించి కూడా కొందరు ఎన్నారైలు బియ్యం కొనుగోలు చేయడంతో ఈ పరిస్థితి దాపురించింది.ఈ పరిస్థితిని గమనించిన దుకాణదారులు ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేశారు. ఒక్కరికి ఒక్క బియ్యం బ్యాగ్ మాత్రమే విక్రయిస్తామని బోర్డుల్లో రాసిపెట్టారు. 15 డాలర్ల విలువ చేసే కిరాణ సామాన్లు కొంటేనే బియ్యం బ్యాగు కొనుగోలు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒక కస్టమర్‌ను ఒక్కసారి మాత్రమే షాపులోకి అనుమతిస్తామని చెప్పారు. సోనా మసూరిలో ఏ రకం బియ్యం తీసుకున్నా.. ఒక్క కుటుంబానికి ఒక్క బియ్యం బస్తా మాత్రమే విక్రయిస్తామన్నారు. బాస్మతీయేతర బియ్యం ఎగుమతిపై కేంద్ర ప్రభుత్వం గురువారం నిషేధం విధించింది. పండగలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నది. దేశీయంగా సరఫరాను పెంచే లక్ష్యంతో నిర్ణయం తీసుకోగా.. రిటైల్ ధరలు అదుపులో ఉండనున్నాయి. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ నోటిఫికేషన్ జారీ చేసింది. బాస్మతియేతర ఉస్నా బియ్యం, బాస్మతి బియ్యం ఎగుమతి విధానంలో ఎలాంటి మార్పు ఉండదు. దేశం నుంచి ఎగుమతి అవుతున్న మొత్తం బియ్యంలో బాస్మతీయేతర బియ్యం వాటా 25శాతం.2022-23 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం నుంచి సన్న బియ్యం మొత్తం ఎగుమతి 4.2 మిలియన్ల డాలర్లకు చేరువలో ఉన్నది. అంతకుముందు సంవత్సరంలో ఎగుమతులు 26.2 మిలియన్లు డాలర్లుగా ఉండేది. భారతదేశం ప్రధానంగా థాయ్‌లాండ్, ఇటలీ, స్పెయిన్, శ్రీలంక, అమెరికాకు సన్న బియ్యాన్ని ఎగుమతి చేస్తుంది. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది వర్షాల కారణంగా పలు రాష్ట్రాల్లో ఖరీఫ్‌లో పంటల ఉత్పత్తి తగ్గింది. ప్రస్తుతం మార్కెట్‌లో బియ్యం ధరలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో బియ్యాన్ని కొద్దిరోజుల పాటు నిషేధించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. మరో ఇప్పటికే టమాట, పచ్చిమిర్చి సహా పలు కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి.

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు బీజేపీ సంఘీభావం

మహబూబాబాద్, జులై 22:(నేటినిజం ప్రతినిధి): గ్రామపంచాయతీ సిబ్బంది న్యాయమైన కోర్కెలను తీర్చాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య ,లేగా రాం మోహన్ రెడ్డి లు కోరారు. ఈ రోజు పెదవంగర మండల కేంద్రము లోని అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామ పంచాయతీ కార్మికుల దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ సర్కారు గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించకుండా వారితో వెట్టి చాకిరి చేయించుకుని వారి క్రృషితో అనేక కేంద్ర ప్రభుత్వ అవార్డులు, రివార్డులు పొంది వారిని మాత్రం కేవలం పని యంంత్రాలుగానే చూస్తున్నరని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ పారిశుద్ధ్య కార్మికుల పాదాలు కడిగి వారి గౌరవాన్ని ఇనుమడింప జేస్తే కేసీఆర్ మాత్రం వారిని అడ్డ పాతాళానికి తొక్కి వేస్తున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగ రాములు, పాలకుర్తి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,,పెదవంగర మండలం అధ్యక్షుడు బొమ్మనబోయిన సుధాకర్,తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్,సత్తిరెడ్డి,నరసింహా చారి, కుమ్మరి కుంట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ శాస్త్ర పరిపాలనలో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి, జూలై 22 (నేటినిజం ప్రతినిధి): న్యాయ శాస్త్ర పరిపాలనలో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం న్యాయ శాస్త్ర పరిపాలన లో శిక్షణ కు షెడ్యూల్ కులాలకు చెందిన న్యాయ శాస్త్ర పట్టభద్రులైన యువతి యువకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు అఖిలేష్ రెడ్డి శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డ్ కులములకు చెందిన న్యాయశాస్త్ర పట్టబద్రులైన యువతీ యువకులకు జిల్లా లోని పబ్లిక్ ప్రాసిక్యూటర్ / గవర్నమెంటు ప్లీడర్ల వద్ద జూనియర్ గా చేర్పించి, మూడు సంవత్సరాల న్యాయశాస్త్ర పరిపాలనలో స్టయిఫండ్ తో కూడిన శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. 2023-24 సంవత్సరానికి గాను ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ అభ్యర్థుల కోసం 8 సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు న్యాయశాస్త్రంలో పట్టబద్రులై ఉండాలని, వార్షిక ఆదాయము రెండు లక్షల రూపాయలకు మించరాదని, (మీసేవ నుండి 01-04-2023 తర్వాత పొందినది) తెలిపారు. అభ్యర్థులు కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలతో, డిగ్రీ, న్యాయ శాస్త్ర విద్య పట్టాలతో, బార్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్, ఆధార్ కార్డు, మరియు రేషన్ కార్డు జిరాక్స్ లతో http://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వార ఆగస్ట్ 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు (02) దరఖాస్తు నమోదైనవని, అర్హులైన అభ్యర్థులు తేది: 5.08.2023 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

వర్షాల వల్ల పంటచేనుల్లో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

–మెదక్ జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి

మెదక్, 22:(నేటినిజం ప్రతినిధి): జిల్లా వ్యాప్తంగా గత నాలుగైదు రోజులుగా భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో జిల్లాలోని అన్నదాతలు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఈ విషయంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయా మండలాల్లోని మండల వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల సహకారం తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి అన్నారు. శనివారం ఆమె తన కార్యాలయంలో మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున ముఖ్యంగా వర్షాధార పంటలైన పత్తి, కంది, మొక్కజొన్న , జొన్న, వరి పంటలను సాగు చేస్తున్న రైతులు తమ పొలాల్లో నీరు అధికంగా నిలువ ఉన్న పరిస్థితులు ఉంటే వెంటనే నీటిని బయటకు పంపించే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. అలాగే నీరు అధికంగా నిలువ ఉన్న, అధికంగా తేమ ఉన్న పంటలో ఎరువులను వేయకుండా ఉండాలని జిల్లా అధికారిణి ఆశాకుమారి రైతులకు సూచించారు. ప్రస్తుత సమయంలో పంటలకు ఎరువులు అందవని... ఎరువుల వేడికి చిన్న మొక్కలు చనిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. అలాగే వరి, కూరగాయల నారుమడుల్లో సైతం నీరు నిలువ ఉండకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి రైతులకు తెలిపారు.

అన్నమయ్య జిల్లాలో ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ.. ఆరుగురు మృతి

అమరావతి, జులై 22:అన్నమయ్య జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ఇవ్వాల (శనివారం) సాయంత్రం పుల్లంపేట వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొట్టన్న ఘటనలో ఆరుగురు చనిపోయారు. మరో ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను రాజంపేట ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తిరుపతి నుంచి కడప వెళ్తున్న ఆర్టీసీ బస్సును పుల్లంపేట వద్ద లారీ ఢీకొట్టినట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

విదేశాల్లో ఉన్న భారతీయులు భారత్ తో కలిసి పని చేయాలని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 22:ఈరోజు ఇక్కడ జరిగిన జాయింట్ 8వ మిషన్ ఇన్నోవేషన్ మినిస్టీరియల్ (ఎంఐ-8), 14వ క్లీన్ ఎనర్జీ మినిస్టీరియల్ (సీఈఎం-14) అంతర్జాతీయ మంత్రుల సమావేశానికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 దేశాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సదస్సును ఉద్దేశించి, కేంద్ర సైన్స్, సాంకేతికం;పీఎంఓ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ, స్పేస్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ విదేశాలలో ఉన్న భారతీయ ప్రవాసులను భారతదేశంతో కలిసి పనిచేయాలని కోరారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ప్రవేశపెట్టిన వైవ్విక్ భారతీయ వైజ్ఞానిక్ (వైభవ్) ఫెలోషిప్ కార్యక్రమం ఈ దిశగా ఒక ముందడుగు అని మంత్రి అన్నారు. తమ దేశాల్లో పరిశోధన కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్న భారతీయ సంతతికి చెందిన (ఎన్ఆర్ఐ/ఓసిఐ/పిఐఓ) అత్యుత్తమ శాస్త్రవేత్తలు/సాంకేతికవేత్తలకు ఫెలోషిప్ ఇస్తారు. ఎంపిక చేసిన 75 మంది సభ్యులు క్వాంటం టెక్నాలజీ, ఎనర్జీ, మెటీరియల్ సైన్సెస్‌తో సహా 18 గుర్తించిన నాలెడ్జ్ వర్టికల్స్‌లో పనిచేయడానికి ఆహ్వానిస్తారు.

ప్రపంచ ఆందోళనలను గుర్తు చేసిన డాక్టర్ జితేంద్ర సింగ్ , వివిధ వాతావరణ లక్ష్యాలను చేరుకోవడానికి మార్కెట్‌లో కొత్త సాంకేతికతలకు ఈ దశాబ్దంలో ప్రధాన ఆవిష్కరణలు చేసే ప్రయత్నం జరగాలని అన్నారు.

ఈ రోజు ప్రపంచం మునుపెన్నడూ లేనంతగా పరస్పరం అనుసంధానం అయి, పరస్పర ఆధారితంగా ఉంది, స్థితిస్థాపకతను సృష్టించేందుకు, వాటిని సరసమైనదిగా చేయడానికి పెద్ద దేశాలకు అనుగుణంగా సార్వత్రిక పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి దేశాల మధ్య మరింత సహకారాలు ఉండాలని మంత్రి స్పష్టం చేశారు.

వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2015లో కోప్-21 సదస్సులో ప్రకటించిన మిషన్ ఇన్నోవేషన్ (ఎంఐ), ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ గురించి కేంద్ర మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు.

మిషన్ ఇన్నోవేషన్ అనేది భారత ప్రధాని ఖాయం చేసిన పదం అని డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రతినిధులకు గుర్తు చేస్తూ, పర్యావరణ చర్య, క్లీన్ ఎనర్జీ కార్యక్రమాలపై కొత్త స్థాయి సహకారాన్ని అందించడంలో, ప్రోత్సహించడంలో అయన పాలసీ లీడర్‌షిప్, మార్గదర్శక కృషికి ఐక్యరాజ్యసమితి గుర్తించిందని తెలిపారు. అందుకు ఛాంపియన్స్ ఆఫ్ ఎర్త్ అవార్డు 2018ని ప్రధానికి ప్రదానం చేసిందన్నారు.

కోప్ -26 సమయంలో పంచామృత రూపంలో వివరించిన క్లీన్ ఎనర్జీపై ప్రధాని మోదీ దృష్టి నిరంతరం ప్రతిబింబిస్తుందని డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రతినిధులతో చెప్పారు, అలాగే వాతావరణ చర్యలపై భారతదేశం లక్ష్యాలు- 2030 నాటికి 500 గిగావాట్ నాన్-ఫాసిల్ ఇంధన శక్తి సామర్థ్యాన్ని చేరుకోవడం; 2030 నాటికి పునరుత్పాదక శక్తి ద్వారా 50 శాతం శక్తి అవసరాలను పూర్తి చేయడం; 2030 నాటికి కర్బన ఉద్గారాలను 1 బిలియన్ టన్నులు తగ్గించడం; 2030 నాటికి 45 శాతం కంటే తక్కువ కార్బన్ తీవ్రతను తగ్గించడం; 2070 నాటికి నికర-సున్నా ఉద్గారాల లక్ష్యాన్ని సాధించడానికి మార్గం సుగమం చేయడం.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రస్తుత కార్యక్రమాలు, ప్రయత్నాలు క్లీన్ ఎనర్జీని వేగవంతం చేయడానికి, ప్రపంచ, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి తమ ప్రయత్నాలే తార్కాణమని అన్నారు. గ్లోబల్ స్థాయిలో, పరిశుభ్రమైన, పచ్చని గ్రహంలో స్థిరమైన, జీవించగలిగే భవిష్యత్తును నిర్ధారించడానికి ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, ఇంధన రంగంలో అవసరమైన మార్పులను నడపడానికి మనమందరం కలిసి పనిచేయాలని సంకల్పిద్దాం అని తెలిపారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, భారతదేశం 75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలను జరుపుకుంటోందని, ఈ ప్రత్యేక తరుణంలో (అమృతకల్) వార్షిక మంత్రిత్వ స్థాయి సమావేశం... శక్తి భద్రత, యాక్సెసిబిలిటీని నిర్ధారించేటప్పుడు ప్రతిష్టాత్మకమైన స్వచ్ఛమైన ఇంధన కట్టుబాట్లను కార్యరూపం దాల్చడానికి ముందుకు సాగాలని ఆయన అన్నారు.

గోవా సమావేశం అనంతరం డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, రేపు ఉ20 ఇంధన పరివర్తన మంత్రుల స్థాయి సమావేశం జరగనుందని, గ్లోబల్ క్లీన్ ఎనర్జీ కమ్యూనిటీ గరిష్ట భాగస్వామ్యాన్ని పొందడం, అత్యున్నత స్థాయిలో నిమగ్నమవ్వడం దీని లక్ష్యం అని తెలిపారు. 2023 జూలై 19 నుంచి జూలై 22 వరకు నిర్వహించనున్న వివిధ స్వచ్ఛ ఇంధన కార్యక్రమాల్లో చేరేందుకు ప్రపంచవ్యాప్తంగా 40కి పైగా దేశాల ప్రతినిధులు గోవాలో సమావేశమయ్యారని ఆయన పునరుద్ఘాటించారు.

భారత పార్లమెంట్‌లో ఆర్‌డి, పరిశోధనలను తదితరాలను ప్రోత్సహించేందుకు 2023లో నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎన్ఆర్ఎఫ్) బిల్లును ప్రవేశపెట్టేందుకు భారత క్యాబినెట్ ఇటీవల ఆమోదం తెలిపిందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ప్రయోగశాలల మొత్తం అంచనా వ్యయం ఐదేళ్లలో రూ. 50,000 కోట్లు, ఇది భారతదేశంలో క్లీన్ ఎనర్జీ పరిశోధన మరియు మిషన్ ఆవిష్కరణలకు మరింత ఊపునిస్తుంది.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, పరిశోధన, ఆవిష్కరణల విలువ గొలుసును అభివృద్ధి చేయడం, యువ మనస్సులలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత సంస్కృతిని పెంపొందించడం, స్టార్ట్-అప్ పర్యావరణ వ్యవస్థ సేకరణ వేగం, స్కేల్, వేగం నుండి స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. 2014లో 350 బేసి స్టార్టప్‌ల నుండి, ఈ సంఖ్య 88,000 స్టార్ట్-అప్‌లకు పెరిగిందని తెలిపారు. భారతదేశం కూడా 107 యునికార్న్‌లకు నిలయంగా ఉంది, వాటిలో 23 గత ఏడాది మాత్రమే ఏర్పాటయ్యాయి.

పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తును సాధించడానికి అన్ని ప్రభుత్వాలు, వ్యాపారాలు, పెట్టుబడిదారులు, పౌరుల అచంచలమైన దృష్టి అవసరమని మంత్రి ముగించారు.

ఈ నెల 25న జాబ్ మేళా

సంగారెడ్డి, జూలై 22 (నేటినిజం ప్రతినిధి): జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 25న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వందన శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇడో బ్రిడ్జి కంపెనీలో (80)ఉద్యోగాల భర్తీకి జూలై 25న ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల పాత వెలుగు ఆఫీస్ లోని జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 20 నుండి 25 సంవత్సరాల లోపు ఉండాలని, బీకాం, బీఎస్సీ, బి సి ఎ, బి ఈ/బీటెక్, ఎంఎన్ సి, ఎంసీఏ విద్యార్హతలు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. జీతం రూ.12,500/- నుండి 18,000/- వరకు ఉంటుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈనెల 25న నిర్ణీత సమయంలోగా తమ విద్యార్హతల ధ్రువపత్రాలు, ఎస్ఎస్ సి మెమో, ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో నేరుగా జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 08455-271010 లో సంప్రదించవచ్చని తెలిపారు.

బొడ్డు రామాంజిరెడ్డిని పరామర్శించిన ఎంపీ మాలోత్ కవిత

ఖమ్మం, జులై 22: (నేటినిజం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొడ్డు రామాంజి రెడ్డి మే నెల 11వ తేదీన ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి కిందపడి గాయాలవడంతో ఎంపీ మాలోత్ కవిత విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

ఈసందర్భంగా ఎంపీ కవిత వెంట స్థానిక సర్పంచ్ సోంపాక నాగమణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణ రెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు కామిరెడ్డి రామకొండా రెడ్డి, పినపాక పట్టినగర్ మాజీ ఎంపీటీసీ తోటమల్ల సరితా, పోతిరెడ్డి గోవిందా రెడ్డి, బీఆర్ఎస్ మండల బీసీ అధ్యక్షులు చేతుల పెద్ద వీర్రాజు, నల్లమోతు సురేష్, పేరం బాలి రెడ్డి, దారం కృష్ణా రెడ్డి, లోకిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, చింతా నాగిరెడ్డి, కటుకూరి వెంకన్న, దారం కాంతా రెడ్డి, ఎటుకూరి అప్పారావు, బోళ్ల రామకృష్ణ, గడిపర్తి వెంకటేశ్వర్లు, కన్నెకంటి యాకుబ్ రెడ్డి, మారం పాపిరెడ్డి, పేరం చిన్నప రెడ్డి, మూల వెంకటేశ్వర రెడ్డి, పోతిరెడ్డి నాగిరెడ్డి, పాలం దివాకర్ రెడ్డి, యారం పున్నారెడ్డి, పేరం సంజీవరెడ్డి, ఉమ్మలరెడ్డి బాలశేఖర్ రెడ్డి, పాలం ప్రకాష్ రెడ్డి, దుగ్గు శ్రీనివాసరెడ్డి, ఆవుల పవన్ కుమార్ రెడ్డి, యారం సుధాకర్ రెడ్డి, యారం శ్రీనివాసరెడ్డి, కాటిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కామిరెడ్డి సుధాకర్ రెడ్డి పండగ రాములు, తదితరులు ఉన్నారు.

గోదావరినది వరద ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించిన ఐజీ చంద్రశేఖర్ రెడ్డి

ఖమ్మం, జులై 22: (నేటినిజం ప్రతినిధి): గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో వరద ఉధృతిని పరిశీలిస్తూ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి శనివారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఉన్న కిన్నెరసాని బ్రిడ్జి వద్ద వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు, ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లను సందర్శించి ఆయా ప్రాంతాల స్థితిగతుల గురించి జిల్లా ఎస్పీ వినీత్.జి ఐపిఎస్ ని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలోకి ఉన్న ప్రవేశ మార్గాలను,జిల్లా నుండి బయటకు వెళ్లే మార్గాల గురించి తెలుసుకుని,అట్టి మార్గాలలో పకడ్బందీగా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి వాహన తనిఖీలు చేపట్టి గంజాయి లాంటి మత్తు పదార్థాల రవాణాను అరికట్టడంలో బాధ్యతగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో భాగంగానే అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతమ్మ సాగర్ ప్రాజెక్టు వద్ద గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించి,అక్కడ అధికారులను ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరి నది క్రమంగా పెరిగే అవకాశం ఉందని, కావున లోతట్టు ప్రాంతాలు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారిన వాగులు, వంకల వద్ద పోలీసు అధికారులు నిరంతరం పెట్రోలింగ్ చేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ప

భరత జాతి హృదయ స్పందన జాతీయ పతాకం

-లయన్ జిల్లా గవర్నర్ లయన్ హనుమాండ్ల రాజి రెడ్డి

హైదరాబాద్, జులై 21: ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత దేశ ప్రతి పౌరుడి హృదయ స్పందన రెపరెపలాడే మన జాతీయ పతాకమని లయన్ జిల్లా గవర్నర్ లయన్ హనుమాండ్ల రాజి రెడ్డి అన్నారు.

ఈ రోజు లయన్స్ ఇంటర్నేషనల్ వేదికగా భగవతీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవోద దినోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడుతూ జాతీయ పతాక రూపశిల్పి మన తెలుగు తేజం పింగళి వెంకయ్య రూపొందించిన భారత జాతీయ పతాకాన్ని 22 జూలై 1947న మన దేశ పార్లమెంట్ ఆమోదించిందని, నాటి నుంచి నేటి వరకు ప్రతి ఏట 22 జూలైన జాతీయ పతాక ఆవోద దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా వాడవాడల భక్తితో నిర్వహించుకోవడం, జతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించడం, జాతీయ జెండా చేతబూని ర్యాలీలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. విశిష్ట అతిథి జిల్లా ఉప-గవర్నర్ లయన్ లింగరాజు కోదండరామ్ మాట్లాడుతూ జాతీయ పతాకం మన ఉనికిని ప్రపంచవ్యాప్తం చేస్తున్నదని, దాని దర్శనంతో దేశభక్తి పొంగి పొర్లుతుందని వివరించారు. నేటి యువత తరం మన జాతి గౌరవం ఇనుమడించేలా ప్రవర్తించాలని అన్నారు.

లయన్ యాదగిరి శేఖర్ రావు, శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వై. శేఖర్ రావు, భగవతీ స్కూల్ చైర్మన్ లయన్ బి రమణా రావులు మాట్లాడుతూ నేటి యువతకు జెండా చరిత్రను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను అవగాహన కల్పించాలన్నారు.

జిల్లా కెబినెట్ కార్యదర్శి మంద వెంకట రమణా రెడ్డి, కార్యక్రమ చైర్మన్ లయన్ కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, రీజియన్ చైర్మన్లు లయన్ గట్టు రాజయ్య, లయన్ జి లక్ష్మయ్య, జోన్ చైర్మన్లు విష్ణువర్ధన్, రావికంటి కృష్ణ కిషోర్‌లతో పాటు నగరంలోని వివిధ లయన్స్ క్లబ్బుల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, ఇతర సీనియర్ లయన్ నాయకులు పాల్గొన్నారు.

ఈ నందర్భంగా జాతీయ జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భగవతి స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

మెదక్ ప్రభుత్వ దయాలసిస్ కేంద్రాన్ని ఇబ్బందులు లేని భవనంలోకి మార్చాలి

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని దయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా దయాలసిస్ కు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకొన్న కలెక్టర్

మెదక్, 22:(నేటినిజం ప్రతినిధి):ప్రస్తుతం మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని దయాలసిస్ కేంద్రాన్ని అన్ని సౌకర్యాలు ఉండే మరో భవనంలోకి మార్చాలని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం జిల్లా ఆసుపత్రిలోని దయాలసిస్ కేంద్రాన్ని కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. ఈ సందర్భంగా దయాలసిస్ కేంద్రాన్ని పూర్తిగా పరిశీలించి ఇబ్బందులు ఉన్నందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అందుకుగాను పక్కనే ఉన్న మరో భవనంలోకి మార్చాల్సిందిగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్‌కు కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో దయాలసిస్ చేసుకొంటున్న పేషెంట్లకు వైద్యం అందుతున్న తీరును స్వయంగా కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. అలాగే దయాలసిస్ కేంద్రంలో ఎంత మంది వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారు... వారి సమయాలను తదితర వివరాలపై అక్కడే ఉన్న సిబ్బందితో స్వయంగా మాట్లాడారు. అనంతరం దయాలసిస్ కేంద్రంలో చేపట్టాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు చేశారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే ప్రస్తుతం ఉన్న కేంద్రంలో నుంచి పక్కన ఉన్న భవనంలోకి మార్చాల్సిందిగా ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.

గుడ్ జాబ్.. హెడ్డుగారు

రాజన్న సిరిసిల్ల, జులై 22:(నేటినిజం ప్రతినిధి): మై వేములవాడ అన్నదాన ట్రస్టు సభ్యుడు, తంగళ్ళపల్లి పోలిస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ చేసిన పనిని సోషల్ మీడియా వేదికగా మెచ్చుకుంటున్న పలువురు మెచ్చుకుంటున్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో రోడ్డుపై చనిపోయి పడిఉన్న ఓ శునకాన్ని పక్కకు తీసివేసి తన మానవత్వాన్ని నిరూపించుకున్న శ్రీనివాస్.

శాంతిభద్రతలు కాపాడడమే కాదు సమాజ సేవలోను నేను ముందుంటానంటు నిరూపించుకున్న శ్రీనివాస్ ను చూసి గుడ్ జాబ్ హెడ్డుగారు అంటూ పలువురు ప్రశంసించారు.

ఘనంగా వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

రాజన్న సిరిసిల్ల, జులై 22:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ వద్ద బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ మ్యాకల రవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. వినోద్ కుమార్ కి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ ఎంపీగా ఇచ్చిన నిదుల నుండే, నేడు వేములవాడలో అభివృద్ధి పనులుజరుగుతున్నాయాన్నారు. ముంపు గ్రామాల ప్రజల, పరిహారం విషయంలో అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి మాజీ ఎంపీ వినోద్ కుమార్ అని కొనియాడారు. పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించేలా కృషి చేస్తునందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, ఏఎంసి డైరెక్టర్ లు, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ లు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, జులై 22:(నేటినిజం ప్రతినిధి): సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ అప్రమత్తతతోనే సైబర్ మోసాలకు చెక్ పెట్టవచ్చన్నారు. జిల్లా పరిధిలో గడిచిన ఆరు నెలల్లో 22 పిర్యాదులో బాధితులు 17,82,433 రూపాయలు కోల్పోవడం జరిగినదని, ఈ యొక్క పిర్యాదులో వెంటనే స్పందించి టోల్ ఫ్రీ నెంబర్లు 1930, డయల్ 100 లకు కాల్ చేసిన పిర్యాదులో 8,32,360 రూపాయలు ఫ్రిజ్ చేయడం జరిగిందని తెలిపారు. వీర్నపల్లి, కొనరావుపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదు అయిన సైబర్ కేసులను ఛేదించి వారు కోల్పోయిన అమౌంట్ ను కోర్టు ద్వారా వారికి అందజేయడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ నేరాలు జరుగు విదానం పట్ల అవగాహన ఉంటే చాలావరకు నేరాలను తగ్గించవచ్చు అని జిల్లా ఎస్పి తెలిపారు. ఒక వ్యక్తికి ఏదైనా ఆశ చూపించి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు వస్తాయని, అతని నుండి వ్యక్తిగత సమాచారం తీసుకుని సైబర్ నేరం చేయడం జరుగుతుందన్నారు. భయం ఏదైనా వ్యక్తికి సంబంధించిన బ్యాంకు అకౌంట్ కానీ, పాన్ కార్డు కానీ, ఇతర అకౌంట్లు బ్లాక్ అవుతుందని భయపెట్టి వారి నుంచి వ్యక్తిగత సమాచారం తీసుకొని సైబర్ నేరం చేస్తున్నారన్నారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930, డయల్ 100కి కాల్ చేస్తే మీరు పోగొట్టుకున్న డబ్బులను చాలా వరకు తిరిగి పొందేలా చేయవచ్చని తెలిపారు. జిల్లా పరిధిలో గతవారం రోజులలో నమోదు సైబర్ కేసుల వివరాలను ఎస్పీ వెల్లడించారు.

బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితునికి గుర్తు తెలియని నెంబర్ నుంచి కాల్ వచ్చిందని, ఆన్లైన్ మోసగాడు తాను దని పర్సనల్ లోన్ ఎగ్జిక్యూటివ్ నుంచి కాల్ చేస్తున్నానని, రెండు లక్షల లోన్ శాంక్షన్ అయిందని బడితుడిని నమ్మించాడం జరిగిందన్నారు. తద్వారా బాధితుల నుంచి లోన్ అప్రూవల్ అండ్ ప్రాసెసింగ్ ఫీజు కోసం పలు దఫాలుగా అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయించుకున్నాడని, తద్వారా బాధితుడు 25,800 నష్టపోయాడన్నారు. ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితునికి గుర్తు తెలియని నెంబర్ నుంచి బజాజ్ పర్సనల్ లోన్ ఎగ్జిక్యూటివ్ అని కాల్ వచ్చిందని, ఐదు లక్షల లోన్ సాంక్షన్ అయిందని నమ్మించాడన్నారు. తర్వాత లోన్ అప్రూవల్ ప్రాసెసింగ్ కి ఇన్సూరెన్స్ ఈఎమ్ఐ అని పలుదపాలుగా అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయించుకున్నాడని, ఇంకా అమౌంట్ డిమాండ్ చేయడంతో బాధితునికి అనుమానం వచ్చిందన్నారు. తద్వారా బాధితుడు 34,400 నష్టపోయాడన్నారు.

ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితునికి ఇంస్టాగ్రామ్ లో ఆన్లైన్ వోనగాడు పరిచయం అయ్యి కొద్దిరోజులు చాట్ చేశాడని, సస్పెక్ట్ యూకే లో ఉంటున్నానని, ఇండియాకి ఆగస్టులో వస్తానని, ఒక పార్సెల్ పంపిస్తున్న అందులో 35 వేల పౌండ్స్ అమౌంట్, జ్యువెలరీ ఉందని చెప్పాడన్నారు. పార్సల్ ఢిల్లీ ఎయిర్పోర్టులో ఆగిపోయిందని, పార్సల్ రావాలంటే టాక్స్, జీఎస్టీ, అమౌంట్ పే చేయాలని నమ్మించాడని, తద్వారా బాధితుడు 5,09,000 నష్టపోయాడన్నారు.

సిరిసిల్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడు హోటల్ బుక్ చేసుకోవడానికి గూగుల్ లో సెర్చ్ చేశాడని, హోటల్ కోసం 1500 పే చేశాడన్నారు. బాధితునికి అన్నోన్ వెబ్సైట్ నుంచి ఫోన్ వచ్చిందని, బాధితునికి మాయ మాటలు చెప్పిమరింత అమౌంట్ పే చేయాలని రిఫండ్ అవుతాయని నమ్మించారని తెలిపారు. తద్వారా బాధితుడు 76,000 నష్టపోయాడన్నారు. లాటరి,లోన్ వచ్చిందని, కాల్ గాని మెసేజ్ గాని వస్తే ఆశపడవద్దని, వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు.

అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చెయ్యవద్దని, చేస్తే వాళ్ళు నగ్నంగా ఉండి, చేసిన వీడియో కాల్ రికార్డు చేసి, బెదిరించి డబ్బులు లాగేస్తారని తెలిపారు.

వేలల్లో పెట్టుబడి లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ ప్రకటనలను నమ్మవద్దని,

తక్కువ డబ్బులు పెట్టినప్పుడు లాభాలు ఇచ్చి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినప్పుడు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తారన్నారు. ఇలాంటి సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి కాల్ చేయాలని సూచించారు. ఉద్యోగం ఇస్తామని, మెసేజెస్ చేసి, మిమ్మల్ని డబ్బులు కట్టమంటున్నారని అంటే వాళ్ళు సైబర్ మోసగాళ్ళు అని గ్రహించాలని అన్నారు. సోషల్ మీడియాలో ప్రకటనలు చూసి పెట్టుబడి పెట్టవద్దని, అది సైబర్ మోసం కూడా కావచ్చన్నారు. తమ ప్రమేయం లేకుండా ఓటీపీ వస్తే దాన్ని ఎవరికీ చెప్పవద్దని, అది సైబర్ నేరగాళ్ల ఎత్తుగడ అయివుండవచ్చని పేర్కొన్నారు.

నేటి యువత దాశరథిని ఆదర్శంగా తీసుకోవాలి : మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, జులై 22: తెలంగాణ వైతాళికుడు దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వైతాళికులను గౌరవించుకోవడం అందరి కర్తవ్యమని అన్నారు.నేటి యువత దాశరథిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని సగర్వంగా ప్రకటించి, తెలంగాణలో ఉద్యమ చైతన్యం కలిగించిన గొప్ప కవి , ఉద్యమకా రుడు దాశరథి కృష్ణమాచార్యులు అని అన్నారు. అగ్నిధార పేరుతో తెలంగాణ ప్రజలను జాగృతం చేశారని వెల్లడించారు.

దాశరథి సాహిత్య రంగంలో చేసిన సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుండడం గర్వకారణమని పేర్కొన్నారు. దాశరథి పేరున అవార్డును అందించడం ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆయన పట్ల ఉన్న గౌరవానికి నిదర్శనమన్నారు.

సిబ్బంది సంక్షేమంకై నిరంతరం అందుబాటులో ఉంటా.. ఏవీ రంగనాథ్

వరంగల్, జులై 22:పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం అన్నివేళలా అందుబాటులో వుంటానని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. ఆర్మూడ్ రిజర్వ్ మరియు హోంగార్డ్స్ సిబ్బంది స్థానిక భీమారంలో శుభం కళ్యాణ వేదికలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఆర్మూడ్ రిజర్వ్ హోంగార్డ్స్ సిబ్బందికి సంబంధించిన శాఖపరమైన సమస్యలు తెలుకోనేందుకు ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమావేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో పాల్గొని సిబ్బందికి సంబంధించిన శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సిబ్బందితో మాట్లాడుతూ? నక్సల్ నియంత్రణలో వరంగల్ పోలీసులకు రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని, నిబద్ధతతో విధులు నిర్వర్తించే వరంగల్ పోలీస్ సిబ్బంది సంక్షేమం పర్యవేక్షించాల్సిన బాధ్యత తనపై ఉందని, ముఖ్యంగా సిబ్బందికి గత కొద్ది రోజులుగా పెండింగ్ లో వున్న సరెండర్, టి.ఎ పెండింగ్ బకాయిలకు త్వరలోనే అందుకుంటారని, అలాగే సిబ్బందిని విధుల్లో ఎలాంటి ఇబ్బందులకు కలిగించకుండా, వారికి అవకాశాన్ని బట్టి విధుల్లో కొన్ని ఎత్తేసి అందుబాటు కల్పించబడుతుందన్నారు.

ఇకపై ప్రతినెలా సిబ్బంది సంక్షేమ కోసం సంబంధిత అధికారుల సమావేశాన్ని నిర్వహిస్తానని, అలాగే సిబ్బంది సమస్యలు తన దృష్టికి వచ్చే విధంగా విభాగాల వారిగా వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి వాటి ద్వారా సిబ్బంది తమ సమస్యలను తెలపవచ్చని, సిబ్బంది కోసం సంక్షేమం దృష్ట్యా డాక్టర్లు, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సిబ్బందికి రాయితీలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే 40 సంవత్సరాలు పై బడిన సిబ్బంది మాస్టర్ హెల్త్ చెకప్, అకస్మికంగా మరణించే హోంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం క్రింద అందజేసే ఒకరోజు వేతనం పథకాన్ని పునరుద్ధరించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

సిబ్బంది ఇకపై శాఖపరమైన ఎలాంటి సమస్య ఉన్నా.. తన దృష్టికి తీసుకురావాల్సిందిగా పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో పరిపాలన విభాగం డిసిపి పుష్పా, ట్రైనీ ఐపిఎస్ అంకిత్, అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్ కుమార్, ఎసిపిలు నాగయ్య, అనంతయ్య, సురేంద్ర, ఏ.ఓ ఆర్.కె స్వామి, ఆర్.ఐలు చంద్రశేఖర్, నగేష్, భాస్కర్, సతీష్, కేయూ ఇన్స్పెక్టర్ అబ్బయ్య, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధి శోభన్ తో పాటు పరిపాలన విభాగం సూపరింటెండెంట్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సెస్ ఏఈ సిద్ధార్థకు సత్కారం

రాజన్న సిరిసిల్ల, జులై 22:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణ సెస్ ఏఈగా బాధ్యతలు చేపట్టిన సిద్ధార్థ, బదిలీపై వచ్చిన సిద్ధార్థ్, ఏఈ సతీష్, ఏఏఓలను సెస్ పట్టణ ప్రతినిధులు జిల్లా వెంకట్ యాదవ్, వాసాలమర్రి గోపిలు శనివారం ఘనంగా సన్మానించారు.

వేములవాడ సెస్ ఏఈగా పనిచేసిన సుష్మ సిరిసిల్లకు బదిలీ కాగా, గంభీరావుపేటలో పనిచేస్తున్న సిద్ధార్థ వేములవాడకు బదిలీ అయ్యారు.

ఈ కార్యక్రమంలో సెస్ అధికారులు లైన్ ఇన్స్పెక్టర్లు తదితరులు ఉన్నారు.

టొమేటో లేదంటే టొమాటొ: ప్రతీ సందర్భానికీ ఎంతో అనువైంది

హైదరాబాద్, జులై 22:మీకు తెలుసా? క్లాసిక్ టొమాటో సాస్ కు సంబంధించి మొట్టమొదటి వంటకం చేసింది ఎంప్రెస్ కేథరీన్ ది గ్రేట్ ఆఫ్ రష్యాకు షెఫ్ గా పని చేసిన ఫ్రాన్సిస్కో లియోనార్డి.చరిత్రలో ఆ క్షణం నుండి, చాలా తక్కువ సమయంలోనే టమాట హోదా అద్భుతంగా పెరిగింది. రాచరికపు విందులు లేదా సాధారణ భోజనం కోసమైనా వంటగదిలో ఇష్టపడే పదార్థంగా మారింది.బహుముఖ ఆదరణ కలిగిఉన్న ఈ పదార్థం ఉచ్చారణలో కూడా వివిధ రకాలుగా ఉంటోంది. మనం దాన్ని "మే"పై స్ట్రెస్ చేస్తూ సహజమైన అమెరికన్ విధానంలో టొమేటో అనవచ్చు లేదా చాలా సహజమైన బ్రిటిష్ టొమాటో అని అనవచ్చు. మనం ఆస్ట్రేలియన్ విధానంలో చివరలో 'ఓ'ని పొడిగిస్తూ కూడా పలకవచ్చు. అ లా ఈ జ్యూసీ గుండ్రటి పదార్థం అందం సౌకర్యవంతంగా ఉంటుంది, విస్తృతంగా అందుబాటులో ఉంటుంది, ప్రతిచోటా సులభంగా ఆనందింప చేస్తుంటుంది.టమాట మొక్క పెరూలో చిన్న చిన్న బెర్రీలతో ఉండే సెమి వైల్డ్ రకంగా ఉద్భవించింది. వంట కోసం దీని ఉ పయోగించడం అనేది మాయా, అజ్టెక్ నాగరికతలలో విస్తృతంగా వ్యాపించింది. వారు మక్కజొన్నతో పాటు దీనిని సాగు చేస్తారు. ఈ పండును "షిటోమాట్" అని పిలుస్తారు. ఇది ఐరోపాకు స్పానిష్ నౌకల ద్వారా తీ సుకురాబడిన చాలా కాలం తరువాత వచ్చిన వివిధ రకాలు మెరుగ్గా, మరింత జీర్ణమయ్యేవిగా రూపుది ద్దుకున్నాయి. ఇది వంటగదిలో అవసరమైన పదార్థంగా మారింది. టమాట మొదటిసారిగా 18వ శతాబ్దంలో యూరోపియన్ వంటకాలలో ఉపయోగించబడింది.పారిశ్రామిక సాంకేతికత అభివృద్ధితో, 19వ శతాబ్దంలో మొట్టమొదటి క్యాన్డ్ టొమాటోలు మార్కెట్లో కనిపించా యి. అతి త్వరలోనే అవి వాటి అధిక షెల్ఫ్ జీవితం, బహుముఖ వినియోగాల కారణంగా అత్యంత విస్తృతం గా వినియోగించబడే రెడీ టు యూజ్ ఉత్పత్తిగా మారాయి. ప్రపంచంలోని ఏ ప్రాంతం నుండి ఏ వంటకాలు ఉన్నా - తయారుగా ఉన్న క్యాన్డ్ టమోటాలు ఎల్లప్పుడూ కచ్చితమైన రుచిని, ఆరోగ్యకరమైన ఉత్తేజాన్ని అందించడానికి సిద్ధంగా ఉంటాయి.ఐరోపాకు చెందిన రెడ్ గోల్డ్ టొమాటో క్యాన్డ్ టొమాటోలు చక్కగా భద్రపరచబడి ఎల్లవేళలా ఉపయోగించడా నికి సిద్ధంగా ఉంటాయి.

శ్రీ జగదాంబ, శ్రీ సంత్ సేవాలాల్ దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, జులై 22:(నేటినిజం ప్రతినిధి): అంబరిపేట, రుద్రంగి కొచ్చగుట్ట తండాలో గిరిజనుల ఆరధ్య దైవం శ్రీ జగదాంబ, శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ల నూతన దేవాలయాల్లో శనివారం శిఖర ద్వాజస్తంభ, యంత్ర సహిత, విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది. దీనికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ జగదాంబ, శ్రీ సంత్ సేవాలాల్ దీవెనలు ప్రజలం దరిపై ఉండాలని కోరుకున్నారు. ఇట్టి మహోత్సవంలో గిరిజన సంప్రదాయ నృత్యం అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, లావుడ్య సంతోష్, లవుడ్యా నరేష్ గుగులోత్ హరి సింగ్, గుగులోత్ రాజేందర్ , మెహన్, పులిసింగ్, అర్సింగ్, రవి, బానోత్ అంజయ్య, గ్రామ సర్పంచ్ తర్రే ప్రభలత మనోహర్, పల్లి గంగాధర్, గంగ నర్సయ్య, నారాయణ, సంతోష్ రెడ్డి, మహేష్, గంగాధర్, అభిలాష్, మనోజ్, పరంధాములు , శ్రీను, సాయి మని పాల్గొన్నారు.

సిరిసిల్ల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత దయాబెటిక్ క్యాంప్.

రాజన్న సిరిసిల్ల, జులై 22:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద నిర్వహించిన క్యాంపులో షుగర్ పరీక్షలు నిర్వహించారు.శనివారం ఉదయం సిరిసిల్ల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత దయాబెటిక్ క్యాంప్ నిర్వహించగా 146 మంది పరీక్షలు చేయించుకున్నారు వారికి వైద్యులు సలహాలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి బాలచందర్, కోశాధికారి దోర్నాల శ్యాంసుందర్ రెడ్డి, క్లబ్ ప్రతినిధులు దుర్గాప్రసాద్ గుగ్గిళ్ళ జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.